# భద్రాద్రిలో కార్తీక శోభ





2వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 05, నవంబర్ 2024 16 పేజీలు

# సర్వేకు వేళాయే..

## రేపటి నుండి జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే




**ఖమ్మం జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సర్వం సిద్ధమైంది. జిల్లాలోని మొత్తం 6లక్షల 33వేల304 కుటుంబాలను సర్వేచేసేందుకు గాను మొత్తం 3719 ఎన్యూమరేటర్లను కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఖరారు చేశారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లతో సర్వే పూర్తి చేయించేందుకు జిల్లా కలెక్టర్ యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రతి ఇంటికి అరగంట చొప్పన సమయం కేటాయిస్తూ సర్వే ఫారంలోని అన్ని ప్రశ్నలకు సమగ్రంగా వివరాలు సేకరించే సర్వేకు ఏర్పాటు చేశారు కాగా సర్వే పూర్తయిన ప్రతి ఇంటికి స్టిక్కర్ అందించేలా ఇప్పటికే సర్వే సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా జిల్లాలోని అన్ని ఇళ్లను సర్వే చేయిస్తామని ఆయన తెలిపారు.**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలో మొత్తం 6,33,304 ఇళ్ల సర్వే కోసం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఇతరశాఖల సిబ్బందితో కలిపి మొత్తం 3719 మంది ఎన్యూమరేటర్లను నియమించామని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ వెల్లడించారు. సర్వేలో భాగంగా ప్రధాన ఉప ప్రశ్నలతో కలిపి మొత్తంగా 75అంశాలపై వివరాలు సేకరిస్తారని ఆయన తెలిపారు. ఏ రోజుకారోజు మండల స్థాయిలో వివరాలను ఆన్‌లైన్ చేయాల్సి

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం
- కుటుంబానికి అరగంట చొప్పన సర్వే
- రేపు ప్రారంభం, 15రోజుల్లో పూర్తి
- జిల్లాలో 6,33,304 కుటుంబాలు
- 3,719 మంది ఎన్యూమరేటర్ల నియామకం

2వ పేజీలో...



16వ పేజీలో...

# రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

ఖమ్మం, ప్రభాతవార్త:

# పారదర్శకంగా.. ఇందిరమ్మ ఇళ్లు

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**4దశలలో 5లక్షల రూపాయలు లబ్దిదారులకు అందజేత**

**రాబోయే నాలుగు సంవత్సరాలలో 20లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడమే లక్ష్యం**



2 లో..



# నేడు నాగులచవితి

**ప్రకృతి ఆరాధనలో భాగంగా నాగదేవతను పూజిస్తారు**

ఖమ్మం కల్చరల్, నవంబర్4, ప్రభాతవార్త:

నాగుల చవితి వేడుకను మంగళవారం జరుపుకునేందుకు జిల్లా ప్రజలు సిద్ధమవుతున్నారు. కార్తీక మాసంలో నాగులచవితి జరుపడం విశేషం. దీపావళి అమావాస్య తరువాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్ధిని నాగుల చవితి పండుగ అంటారు. కొందరు శ్రావణ శుద్ధ చతుర్ధినాడు జరుపుకుంటారు.ప్రకృతి మానవ మనుగడకు జీవనాధరమైనది.కనుక దానిని దైవస్వరూపంగా భావించి మన పూర్వీకులు 2వ పేజీలో...

# నిర్లక్ష్యం... వీడేది ఎన్నడు ..?

- లారీల కొద్ది తరలిపోతున్న ధాన్యం
- కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో అధికారుల అలసత్వం
- ప్రతీ ఏడాది ఇదే తంతు
- ఇదే అదునుగా భావించిన దళారీ వ్యాపారులు
- క్వింటాకు రూ.200 నష్టపోతున్న రైతాంగం
- ప్రేక్షక పాత్ర వ్యవహరిస్తున్న మార్కెటింగ్ శాఖ అధికారులు



9వ పేజీలో...

# సర్వేకు వేళాయే..

(మొదటి పేజీ తరువాయి..)

ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందుతున్న వారు, ఇంకా మిగిలిన అర్హుల వివరాలు లెక్క తేలుతుందని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వ పరంగా చేపట్టే కార్యక్రమాలకు ఈ సర్వే కీలకంగా మారనుందని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ వెల్లడించారు.

**– జిల్లాలో 6,33,304 కుటుంబాలు –**

జిల్లాలో మొత్తం 6 లక్షల 33 వేల 34 కుటుంబాలు ఉన్నాయని వీటన్నింటి సర్వేకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు కాగా ఖమ్మం జిల్లాకు సంబంధించి 2011లో ఒకసారి జనగణన జరిగిందని, తిరిగి 13 సంవత్సరాలకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి సర్వే చేయిస్తోందని కలెక్టర్ తెలిపారు. తొలుత జిల్లాలో ఇళ్లను 6,7 తేదిల్లో గుర్తిస్తారనీ, ఆ తర్వాత 8వ తేది నుంచి ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయికి వెళ్లి సర్వే మొదలుపెడతారని కలెక్టర్ వెల్లడించారు.నాడు జనగణన సమయంలో వివరాలు నమోదు చేసినట్లుగా 150 ఇళ్లను ఒక ఎన్యూమరేషన్ బ్లాక్ (ఈబీ)గా తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఒక్కొక్కరు రోజుకు పది ఇళ్ల చొప్పున పదిహేను రోజుల్లో 150 ఇళ్ల సర్వే పూర్తి చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పాత జనాభా లెక్కల ప్రకారమే (ఎన్యూమరేషన్ బ్లాక్) ఈబీలను పరిగణనలోకి తీసుకున్నామని గుర్తు చేశారు. ఇటీవల జిల్లా జనాభా పెరిగినందున ఎన్యూమరేషన్ బ్లాక్‌లోనే 250 ఇళ్లు ఉంటే మొదటి 150 ఇళ్లకు ఒకరు మిగతా 100 ఇళ్లకు ఇంకో ఎన్యూమరేటర్‌ను నియమించి దీనిని 100/ఏ, 100/బీగా గుర్తిస్తామని కలెక్టర్ సూచించారు. సర్వేపై ఇటీవల పైలట్ ప్రాజెక్టు నిర్వహించిన విషయాలను కలెక్టర్ గుర్తు చేశారు.

**– ప్రశ్నావళిలో 75 ప్రశ్నలు –**

రేపటి నుండి ఖమ్మంజిల్లాలో ప్రారంభం కానున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో మొత్తం ప్రశ్నావళిలో 75 ప్రశ్నలు ఉండడంతో ఒక్కో ఇంట్లో సేకరించడానికి అరగంట పట్టే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. అందుకే రోజుకు పది ఇళ్ల చొప్పున 15 రోజుల్లో ఎన్యూమరేటర్ సర్వే పూర్తి చేయాల్సి ఉంటుందని అన్నారు. సర్వే చేసిని ప్రతి ఇంటికి ఒక స్టిక్కర్ వేస్తారని ఇది ఒక ప్రత్యేక గుర్తింపు అని, అలాగే ఎన్యూమరే ఇస్తున్న స్టేషనరీతో కూడిన బ్యాగ్ మండలాల నుంచి సిబ్బందిని తీసుకున్నామని తెలిపారు. కాగా జిల్లా కేంద్రంలోని కార్పొరేషన్ పరిధిలో సర్వే పర్యవేక్షణ బాధ్యతలు అదనపు కలెక్టర్ శ్రీజకు అప్పగించామని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలల టీచర్లతో సర్వేకు సిద్ధం చేశామని తెలిపారు. ఇందుకుగాను 1,518 మందిని తీసుకున్నారు. మొత్తంగా ఎన్యూమరేటర్లలో ఉపాధ్యాయులు 50శాతం ఉంటారని కలెక్టర్ అన్నారు. పీఎస్‌ల ఉపాధ్యాయులు ఒక పూట పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న బోజనం తర్వాత సర్వేలో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు 1,158 మంది, ఆశావర్కర్లు, సీఆర్పీలు, వీఓఏలు, పంచాయతీ కార్యదర్శులు ఇతర శాఖల సిబ్బంది ఉంటారు. వీరంతా రెగ్యులర్ ఉద్యోగులనే తీసుకున్నామని స్పష్టం చేశారు. జిల్లాలో సర్వేలో 2011 జనగణన ప్రకారం జిల్లాలో 3,033 ఎన్యూమరేషన్ బ్లాక్‌లు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత జనాభా ప్రకారం 3,654బ్లాక్‌లు వచ్చాయి. ఇందులో ఒక్క ఖమ్మం కార్పొరేషన్‌లోనే 1600 బ్లాక్లు ఉన్నందున ఇక్కడ ఎక్కువ బృందాలను నియమించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. సర్వే వివరాలను ఏరోజుకారోజు మండలాల వారీగా స్టాటిస్టికల్ అధికారి పర్యవేక్షణలో పది మంది ఆపరేటర్లతో ఆన్‌లైన్ చేయిస్తామని తెలిపారు. మొత్తంగా 20రోజుల్లో డేటా ఎంట్రీ పూర్తవుతుందని ఆ తర్వాత సమగ్ర వివరాలను ప్రభుత్వానికి పంపిస్తామని ఆయన వెల్లడించారు. ఈ సర్వే ద్వారా జిల్లాలో ఇళ్లు, జనాభా, ఇతర వివరాలు అన్నీ స్పష్టంగా తెలిసిపోతాయని అన్నారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు అర్హత కలిగిన ఆశా కార్యకర్తలు, అంగన్ వాడీ టీచర్లను ఎన్యూమరేటర్లుగా తీసుకున్నాం. నియోజకవర్గానికి ఒకరు చొప్పున ఐదుగురు అధికారులను పర్యవేక్షణకు నియమించాం. ఖమ్మంకు జెడ్పి డిప్యూటీ సిఈవో నాగలక్ష్మి, పాలేరుకు అడిషనల్ డీఆర్డీవో నూరుద్దీన్, వైరాకు డీఎల్పీఓ రాంబాబు, సత్తుపల్లికి కల్లూరు ఆర్డీఓ, మధిరకు ఖమ్మం ఆర్డీఓను నియమించగా పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్‌వైజర్ చొప్పున 314 మందిని కేటాయించామని కలెక్టర్ వెల్లడించారు.సర్వే చేసే ప్రాంతాల్లో ఒక రోజు ముందుగానే సమాచారం ఇచ్చి ప్రజలు అన్ని పత్రాలు అందుబాటులో ఉంచుకునేలా అవగాహన కల్పిస్తామని కలెక్టర్ వివరించారు. తద్వారా నిర్దేశిత సమయంలో సర్వేపూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు. పదిమందికి ఒక సూపర్‌వైజర్ ఈ సర్వేలో నిమగ్నమై ఉంటారని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ స్పష్టం చేశారు.

# నేడు నాగులచవితి

(మొదటి పేజీ తరువాయి..)

చెట్టును,పుట్టను,రాయిని,రప్పను,కొండను,కోనను,నదిని,పర్వతాన్ని ఇలాసమస్త ప్రాణికోటిని దైవ స్వరూపంగా చూసుకొంటూ పూజిస్తూ వస్తున్నారు.ఇదే మన భారతీయ సంస్కృతిలోని విశిష్టత.నిశితంగా పరిశీలిస్తే అందులో భాగంగానే నాగుపాము ను కూడా నాగరాజుగా,నాగదేవతగా పూజిస్తూ వస్తున్నారు. ఈ పాములు భూమి అంతర్భాగమందు నివసిస్తూ భూసారాన్ని కాపాడే ప్రాణులుగా సమస్త జీవకోటికి నీటిని ప్రసాదించే దేవతలుగా తలచేవారు.ఇవి పంటలను నాశనం చేసే క్రిమికీటకాదులను తింటూ,పరోక్షంగా రైతుకు పంట నష్టం కలగకుండా చేస్తాయట.అలా ప్రకృతి పరంగా అవి మనకు ఎంతో సహాయపడుతూ ఉంటాయి. మన పురాణాలలో నాగులచవితి గురించి ఎన్నో గాథలు ఉన్నాయి.దేశమంతట పలు దేవాలయాల్లో మెలికలతో ఉన్న నాగేంద్రుని విగ్రహాలు కనిపిస్తూ ఉంటాయి.ఈ నాగులచవితి నాడు నాగేంద్రుని శివభావముతో అర్పిస్తే సర్వరోగాలు పోయి సౌభాగ్యవంతులవుతారని భారతీయుల నమ్మకం.ఈ మానవ శరీరమనే పుట్టుక తొమ్మిది రంధ్రాలు ఉంటాయి.వాటినే నవరంధ్రాలు అంటూ ఉంటారు.మానవ శరీరంలో నాడులతో నిండివున్న వెన్నెముకను వెన్నుబాము అని అంటారు. అందు కుండలినీ శక్తి మూలాధారచక్రంలో పాము ఆకారం వలెనే ఉంటుందని యోగాశాస్త్రం చెబుతుంది.ఇది మానవ శరీరంలో నిదురిస్తున్నట్లు నటిస్తూ కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సార్యాలనే విషాల్ని గక్కుతూ,మానవునిలో సత్వగుణ సంపత్తిని హరించి వేస్తూ ఉంటుందని అందుకు నాగులచవితి రోజున ప్రత్యక్షంగా విషసర్ప పుట్టలను ఆరాధించి పుట్టలో పాలు పోస్తే మానవునిలో ఉన్న విషసర్పం కూడా శ్వేతత్వం పొంది,అందరి హృదయాలలో నివసించే శ్రీమహావిష్ణువు నకు తెల్లని ఆది శేషువుగా మారి శేషపాన్పుగా మారాలని కోరికతో చేసేదే.ఈ నాగుపాము పుట్టలో పాలు పోయుటలో గల అంతర్యమని చెప్తారు పెద్దలు . నాగుల చవితి రోజు ఆవు పాలు పుట్టలో పోసి నాగపూజను చేసి చలిమిడి,చిమ్మిలి(నువ్వులతో చేస్తారు).అరటిపళ్ళు.తాటి బుర్రగుంజు,తేగలు మున్నగునవి నివేదన చేస్తారు. ఆ సందర్భంగా పుట్ట వద్ద దీపావళి నాడు మిగిలిన మతాబులు,కాకరపువ్వోత్తులు,టపాసులు మొదలైనవి చిన్నపిల్లలు ఎంతో సంతోషంగా కూడా కాలుస్తారు.మన భారతీయుల చాలా ఇళ్ళలో ఇలవేల్పు సుబ్రహ్మణేశ్వరుడే ఆరాధ్య దైవంగా పూజిస్తారు.కాబట్టి వారి పేరును చాల మంది నాగరాజు,ఫణి,సుబ్రహ్మణ్యం,సుబ్బారావు వగైరా పేర్లు పెట్టుకుంటూ ఉంటారు.

# నేడు రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళనం

**వేలాది మంది గిరిజనులతో సాంస్కృతి సాంప్రదాయాలతో ప్రదర్శన**


**హాజరవుతున్న వివిధ వామపక్ష పార్టీల ప్రతినిధులు**

**ప్రజా ప్రతినిధులు, గిరిజన, ఉద్యోగ సంఘాల నేతలు**

**భక్తరామదాసు కళాక్షేత్రాన్ని పరిశీలించిన తెలంగాణ గిరిజన సంఘం, రాష్ట్ర జిల్లా నాయకులు**

**ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 4, ప్రభాతవార్త:**

తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట స్థాయి గిరిజన సమ్మేళనం నేడు భక్త రామదాసు కళాక్షేత్రంలో జరుగుతుందని సమ్మేళనం జరుగు స్థలాన్ని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ శ్రీరాంనాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య వీరభద్రం, భూక్య శ్రీనివాస్ నాయక్, సేవాలాల్‌స సేవ రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు బానోత్ కిషన్‌నాయక్, గిరిజన సంఘం నగర నాయకులు డుంగ్రోత్ శంకర్‌నాయక్,



బోడ మోహన్ నాయక్, ధారావత్ ప్రభాకర్ నాయక్‌లు పరిశీలించారు. ఉదయం 10గంటలకు పెవిలియన్ గ్రౌండ్ నుండి గిరిజన సంస్కృతి సాంప్రదాయాలతో భారీ ప్రదర్శన ర్యాలీ ఉంటుందని వారు తెలిపారు. 11గంటలకు భక్తరామదాసు కళాక్షేత్రంలో సమ్మేళనం జరుగుతుందని ఈ సమ్మేళనంలో గిరిజన, ఉద్యోగ సంఘాలు, గిరిజన ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, మేధావులు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ సమ్మేళనం జయప్రదం కోసం అందరూ కదిలి రావాలని విజ్ఞప్తి చేశారు.

# భద్రాద్రిలో కార్తీక శోభ

**-మొదటి సోమవారం సందర్భంగా గోదావరి స్నానానికి పోటెత్తిన భక్తులు**

**-భక్తులతో కిక్కిరిసిన శైవక్షేత్రాలు**

**-కన్నులవిందుగా గోదావరి నదీ హారతి**

**-తన్మయత్వంతో పులకరించిన భక్తజనం**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలో కార్తీక శోభ సంతరించుకుంది. మహేశ్వరుడికి అత్యంత ప్రీతికరమైన కార్తీకమాసం మొదటి సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఉదయాన్నే పవిత్ర గోదావరి పుణ్యస్నానాన్ని ఆచరించారు. కార్తీక దీపాలను వెలిగించారు. సమీప శైవక్షేత్రాల వద్ద భక్తజనం బారులు తీరారు. పూజలు అభిషేక కార్యక్రమాలను చేపట్టారు. అదేవిధంగా ఉపవాస దీక్షలను ఆచరించారు. ప్రధానంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీఅన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారి ఆలయంలోని పరమ శివుడుని దర్శించి తరించారు. స్వామి వారు భక్తులకు భస్మాసురుడి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకస్వాములు విభూతితో భస్మాభిషేకం, తదితర పూజా కార్యక్రమాలను చేపట్టారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం భక్తులతో కలిసి కార్తీక దీపాలను వెలిగించారు. "మహిళా భక్తులు శివలింగం ఆకారంలో దీప ప్రమిదలను అమర్చిన తీరు మరింత ఆకట్టుకుంది." అదేవిదంగా ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో భక్తులు ఆసక్తిగా పాల్గొన్నారు. సన్యాసిశర్మ కార్తీక పురాణ ప్రవచనం చేసి లలితా సహస్త్రనామాలను పఠింపజేశారు. పట్టణ వాసి లలిత ఆధ్వర్యంలో భక్తి సంగీతం, వరలక్ష్మి శిష్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శన భక్తులకు అబ్బురపరిచాయి.

**-కన్నులవిందుగా గోదావరి నదీ హారతి**

కార్తీక మాసం మొదటి సోమవారంను పురస్కరించుకుని భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పర్యవేక్షణలో గోదావరి నదీ హారతి కార్యక్రమాన్ని అర్చకస్వాములు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. సాయంత్రం దేవస్థాన యంత్రాంగం వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు, కోలాట నృత్యాల నడుమ దేవస్థానం నుంచి చప్టా దిగువ మీదుగా గోదావరి ఒడ్డుకు చేరుకున్నారు. ప్రధానార్చకుల ప్రత్యేక మంత్రోచ్చరణాల నడుమ అర్చకస్వాముల బృందం గోదావరమ్మకు నదీ హారతిని ఇచ్చారు. ఇది చూసిన భక్తజనం తన్మయత్వంతో పులకరించిపోయారు.

# అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు

**ఖమ్మం బ్యూరో, నవంబర్ 4, ప్రభాతవార్త:**

అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 59వ డివిజన్ దానవాయిగూడెంలో పర్యటించి ఎస్‌డిఆర్‌ఎస్ నిధులు రూ.25లక్షలతో చేపట్టిన సిసి కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గడిచిన 10సంవత్సరాలలో ఆనాటి ప్రభుత్వం పేదవాడికి ఇళ్ల అంశం ఎన్నికల సమయంలో మాత్రమే ఊహ జనిత చిత్రాలు మీడియాలో చూపిస్తూ కాలం గడిపిందని మార్పు కావాలని అది ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని ప్రజలు ప్రజా ప్రభుత్వం ఎన్నుకొని 11నెలలు కావస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్ పరిపాలించిన సమయంలో ఉమ్మడి రాష్ట్రంలోనే తెలంగాణ పది జిల్లాల పరిధిలో 19లక్షల 56వేల ఇళ్లను వైఎస్ఆర్ చేతుల మీదుగా పేదలకు కట్టి ఇవ్వడం జరిగిందని, అదే విధంగా నేడు పార్టీలకు, కులాలకు,మతాలకు అతీతంగా ప్రతి గ్రామంలో బహు పేదవారికి గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిట మంజూరు చేస్తామని, 400 చదరపు అడుగులతో ఇల్లు నిర్మిస్తామని అన్నారు. ప్రభుత్వ సహాయాన్ని నాలుగు దశలలో పునాది వేసినప్పుడు లక్ష రూపాయలు లెంటల్ లెవెల్‌లో లక్షా 25వేల రూపాయలు, స్లాబ్ దగ్గర ఒక లక్షా 75వేలు, గృహ ప్రవేశం సమయానికి మరో లక్ష రూపాయలు లబ్ధిదారులకు నేరుగా అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధుల విడుదల ఉంటుందని, నవంబర్ నెలాఖరు నాటికి అర్హుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, రాబోయే నాలుగు సంవత్సరాలలో 20లక్షల ఇళ్లకు తగ్గకుండా నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ ప్రత్యేక యాప్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పర్యవేక్షిస్తామని అన్నారు. నవంబర్ 20 తరువాత గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందని అదే విధంగా గతంలో ప్రారంభించి పూర్తికాని డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి కరెంటు, త్రాగునీరు వంటి మౌళిక వసతులు కల్పించి లబ్దిదారులకు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నర్సింహారావు, మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ కృష్ణలాల్, డిఇ మాధవిదేవి, ఏఈ కుమారస్వామి, శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య, ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రొహిబిషన్'ను మరిచిన ఎక్సైజ్‌శాఖ

## - సర్కిల్ పరిధిలో గంజాయి జాడలపై దాడులేవి?
## - రైళ్ళలో దొరికే 'గంజాయి' నిందితుల జాడేది
## - ప్రశ్నార్ధకంగా మధిర ఎక్సైజ్‌శాఖ పనితీరు

**అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతంగా ఉన్న మధిర ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్న మాదకద్రవ్యాల దందాపై నియంత్రణ యంత్రాంగాలు నిద్దరోతున్నాయన్న విమర్శలున్నాయి...అక్రమమద్యంతో పాటు నిషేదిత వస్తువులు,మాదకద్రవ్యాల అంశాలపై నిర్మూలనలపై దృష్టిసారించాల్సిన ఎక్సైజ్‌శాఖ కేవలం మద్యం అమ్మకాలు ఆదాయాలపై మాత్రమే పనిచేస్తుందనేది సుస్పష్టం...రైళ్ళలో తరలిస్తున్న 'గంజాయి'పై మాత్రమే సమాచారం అందుకుని దాడులు చేస్తున్న వీరు నిందితులను ఒక్కరిని అరెస్ట్‌చేయకపోవడం శాఖ పనితీరుకు నిదర్శనం...**



మధిర,నవంబర్ 4ప్రభాతవార్త

అంతరాష్ట్ర సరిహద్దు కలిగి నిత్యం వందలాదిగా వాహనాల రాకపోకలకు కేంద్రంగా ఉన్న మధిర సబ్‌డివిజన్ ప్రాంతం అక్రమదందాలకు కూడా కేంద్రబిందువుగా మారుతుందన్న వాదన అభిప్రాయాలు ప్రజలనుండి వెలువెత్తుతున్నాయి.

ప్రధానంగా సౌత్‌సెంట్రల్,నార్త్ ఈస్ట్‌తో కూడి దేశవ్యాప్త కనెక్టివిటి కలిగిన రైల్వే కారిడార్ ఉన్న ఈప్రాంతం రైల్వేతో పాటు హైవే రహదారులను కలుపుతూ అంతర్గత రోడ్డుమార్గాలు కూడా అక్రమదందాకు మార్గాన్ని సుగమం చేస్తున్నాయి. కేవలం విశ్వసనీయ సమాచారాలు ఉంటే తప్ప అక్రమార్కులకు ఈసర్కిల్‌పరిధి రాచమార్గం అనేది సుస్పష్టం. మాదకద్రవ్యాల నియంత్రణ, అక్రమమద్యం,ప్రభుత్వనిషేదిత వస్తువులపై ప్రత్యేక తనిఖీలను నిర్వహిస్తూ నియంత్రించాల్సిన ఎక్సైజ్ పోలీస్‌శాఖ కేవలం మద్యం విక్రయాల అంశాలు మినహా ఎక్కడా ఈశాఖ పరిధిలోని ఇతర విధుల నిర్వహణా బాద్యతలపై యంత్రాంగం దాడులు నిర్వహించిన దాఖలాలు కాని, కనీసం తామున్నామన్న ఉనికిని,భయాన్ని కల్పించే విధంగా దాడులు,ఆవగాహనణ చర్యలు చేపట్టిన దాఖలాలు కాని లేవంటే అతిశయోక్తి కాదేమో. శాంతిభద్రతల అంశాలపై దృష్టి సారించాల్సిన ఖాకీలు ప్రత్యేక తనిఖీల పేరుతో అడపాదడపా చేపడుతున్న చర్యలు కూడా నామామాత్రమే కావడం గమనించాల్సిన విషయం. ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో విశ్వసనీయ సమాచారాల మేరకు రైల్వే జిఆర్‌పి,ఆర్‌పిఎఫ్ నియంత్రణా పరిధిలోని రైళ్ళలో జరుగుతున్న తనిఖీలలో బాగంగా గంజాయిని స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు వాటిని తరలిస్తున్న నిందితులను అదుపులోకి తీసుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భువనేశ్వర్‌నుండి వస్తున్న ఈరైలులో అనేక ముఖ్యమైన పట్టణాలు,జంక్షన్‌ల మీదుగా ప్రయాణించి వచ్చే ఈరైలులో నిత్యం తనిఖీలు చేసే అవకాశాలు మెండుగానే ఉంటాయి. అన్ని స్టేషన్లు దాటి తెలంగాణ పరిధిలోని వచ్చిన తరువాత కేవలం మధిర సర్కిల్ పరిధిలోని సిబ్బందికి మాత్రమే ఈ గంజాయి తరలింపు ఆచూకి సమాచారం అందుతుండడం,వాటిని స్వాధీనం చేసుకుంటుండడం అభినందించదగ్గ అంశమే. అయితే ప్రస్తుతం విస్తృతంగా అందుబాటులో ఉన్న నిఘా సాంకేతిక అంశాలతో ఏప్రయాణీకుడు ఎక్కడ ఎక్కాడు, అతనివెంట ఉన్న వస్తువులు,బ్యాగులు, ఇతరత్రా విషయాలను పరిశీలిస్తే నిందితులు ఎవరా అనేది స్పష్టమయ్యే అవకాశాలున్నాయి. దీనికి అనుగునంగానే బోగీలలో ప్రయాణించే ప్రయాణీకుల లగేజీలు తనిఖీలు చేసే క్రమంలో అనుమానిత వస్తువులపై నిఘా పెట్టే ఆర్‌పిఎఫ్,జిఆర్‌పి యంత్రాంగం ఎందుకు నిందితులను గుర్తించలేకపోతుందనేది ప్రశ్నగా మారింది. గడిచిన 4ఏళ్ళలో 42 గంజాయి స్వాధీన కేసులను నమోదు చేసినట్లు చెపుతున్న ఎక్సైజ్ శాఖ కేవలం జాయింట్ ఆపరేషన్‌లో ఒక కేసులో దొరికిన ఇరువురికి మాత్రమే శిక్షపడేలా చేసిందనేది రికార్డులు చెపుతున్న నిజం. రైళ్ళలో గంజాయిని స్వాధీనం చేసుకుంటున్న ఎక్సైజ్ పోలీసులు నమోదులు చేసిన కేసుల విషయంలో దర్యాప్తు పేరిట ఇంతవరకు ఎంతమందిని నిందితులుగా గుర్తించిందనేది వెల్లడించకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా మధిర సర్కిల్ పరిధిలో విచ్చలవిడిగా గంజాయికి బానిసలుగా మారిన పలువురు పెద్దఎత్తున గంజాయిని ఇతర ప్రాంతాల నుండి తీసుకువస్తున్నారన్న విషయం బహిరంగరహస్యమే. అయినా ఎక్కడా ఇంతవరకు ఎక్సైజ్ శాఖ నియంత్రణా చర్యలు చేపట్టకపోవడం, మరోపక్క తమ పరిధిలోనిది కాకున్నా లాఅండ్ ఆర్డర్ పోలీసులు ఈ అంశాన్ని పట్టిపట్టనట్లు పట్టించుకోడం భావిభారతపౌరులుగా ఉన్న యువత చెడువ్యసనాలకు ప్రత్యక్షంగానే బానిసలుగా మారేందుకు దోహదకారిగా మారుతున్నది.'మేడిపండు' చందంగా మధిర సర్కిల్‌లో కొనసాగుతున్న నిషేదిత మాదకద్రవ్యాలపై నియంత్రణాధికార విధినిర్వహణ బాద్యతలు కలిగిన యంత్రాంగం దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం గౌరవ అధ్యక్షుడిగా రాములునాయక్



క్రైమ్ ఖమ్మం ప్రభాతవార్త :

ఖమ్మంలోని విశ్రాంత పోలీసు అధికారుల సంఘం కార్యాలయంలో సోమవారం సంఘం సమావేశం అధ్యక్ష, ప్రధాన కార్యాదర్శులు ఆర్.రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణల ఆధ్వర్యంలో జరిగినది. సమావేశానికి వచ్చిన సభ్యులకు మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షా శిబిరము ఏర్పాటు చేసి సభ్యులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఖమ్మం సైబర్ క్రైమ్ డీఎస్పీ పివి. ఫణీందర్ చే సైబర్ క్రైమ్ సమాచారం, భద్రత గురించి సభ్యులకు అవగాహన సదస్సు ఏర్పాటుచేసినారు. సైబర్ క్రైమ్ డీఎస్పీ మాట్లాడుతూ సమాజంలో అన్ని నేరాల కన్నా సైబర్ నేరాలు ఎక్కువగా నమోదు అవుతున్నాయని అవసరకాలములో 1930కు డయల్ చేసి సహాయం పొందవచ్చునని ఎయిర్టెల్ సిమ్ కార్డు కంటే ఇతర నెట్‌వర్క్ కంపెనీల సిమ్ కార్డుల నుండి ఫోన్ చేస్తే సత్వర చర్యలు తీసుకోబడతాయని అప్రమత్తం చేశారు. విశ్రాంత పోలీసు అధికారులకు తమ కార్యాలయం నుండే జీవన్ ప్రమాణ్ పత్రాలను (లైఫ్ సర్టిఫికెట్స్) ఆన్‌లైన్లో పంపే ప్రక్రియకు మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ ప్రారంభోత్సవం చేశారు. సమావేశంలో విశ్రాంత ఎస్ఐ, మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్‌ను గౌరవ అధ్యక్షులుగా విశ్రాంత ఎస్పీ తాడూరి జనార్ధన్‌ను గౌరవ సలహాదారుగా సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. వారిని సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. సంఘం అభివృద్ధి కొరకు మాజీ ఎమ్మెల్యే రాములునాయక్ 1 లక్ష రూపాయలు, విశ్రాంత సీఐ కె.వెంకటేశ్వర్లు రూ.9500, విశ్రాంత ఏఎస్ఐ కె.సోమేశ్వరరావు రూ.6000ల రూపాయలను నగదుగా సంఘం అభివృద్ధి కొరకు విరాళంగా ఇచ్చారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎంతో ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తూ సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో విశ్రాంత అదనపు ఎస్పీ ఎస్వి ప్రతాపరెడ్డి, విశ్రాంత డీఎస్పీ కె.నర్సయ్య, కోశాధికారి కర్నాటి సోమయ్య, రంగారావు, ఖాసీమ్, హరిసింగ్, రామకృష్ణ, సైబర్ క్రైమ్ ఎస్ఐ రంజిత్ మొదలైనవారు పాల్గొన్నారు.

## ముందస్తుగా సర్పంచ్‌లను అదుపులోకి తీసుకున్న పోలీసులు



కామేపల్లి, ప్రభాతవార్త:

మండలంలో నలుగురు సర్పంచ్‌లను ఎస్సై బి.సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తుగా సోమవారం అదుపులోకి తీసుకున్నారు. పెండింగ్ బిల్లుల కొరకు ఛలో హైదరాబా ద్‌కు సర్పంచుల సంఘం పిలుపునివ్వటంతో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షురాలు మూడు దుర్గాజ్యోతి (కొమ్మినేపల్లి), పులసం జయమ్మ,(మద్దులపల్లి),మూడు రాధ (బర్లగూడెం) బిఆర్ఎస్ తోపాటు సర్పంచుల సంఘం మండల నేత, బీజేపీ మండల అధ్యక్షులు జర్పల రామారావు (ఆర్కేపురం)ను

అదుపులోకి తీసుకున్నారు.బైండోవర్ చేసిన అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై వారిని పోలీసులు విడుదల చేశారు.కాగా సర్పంచులను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు చేయటం అమానుషమని బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు విమర్శించాయి.సర్పంచుల పెండింగ్ బిల్లులను సత్వరమే విడుదల చేసి చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నేరాలు-దారుణాలు

## రేషన్‌కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇండ్లు
### - రెండో విడత నుంచి రేషన్‌కార్డు ఉంటేనే అర్హులు



కూసుమంచి నవంబర్ 04, ప్రభాతవార్త :

రేషన్‌కార్డు లేకపోయినా మొదటి విడతలో పేదోళ్ళు, బహుపేదోళ్ల ఇలా కేటగిరిల వారీగా పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. త్వరలోనే రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. రెండో విడత నుంచి రేషన్ కార్డు ఉంటేనే ఇందిరమ్మ ఇళ్లు పొందేందుకు అర్హులవుతారని స్పష్టం చేశారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలతో మంత్రి పొంగులేటి సమావేశమయ్యారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై సంబంధిత అధికారులు, నాయకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సమీక్ష అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండాలని అప్పుడే స్థానిక స్థితిగతుల పైపట్టు కలిగి ఉంటారని పేర్కొన్నారు. గతంలోనూ ఈ విషయాన్ని చెప్పినట్లు గుర్తు చేశారు. వీలైనంత త్వరగా వారు పనిచేస్తున్న గ్రామంలోనే నివాసం ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. గ్రామ కార్యదర్శులపై ఎంపీడీవోల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం వహించే కార్యదర్శులపై నిర్దాక్షణ్యం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో వికలాంగుల, వృద్ధాప్య, వితంతు మొదలగు పెన్షన్‌కు అర్హులైన వారిని గుర్తించాలని, అనర్హులకు ఒకరికి కూడా పెన్షన్ ఇవ్వొద్దని అన్నారు. అర్హులకు ఎంతమందికి ఇవ్వడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని...పొరపాటున ఒక అనర్హుడికి ఇచ్చినా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఆ అనర్హుడిని ఉదహరిస్తూ అర్హత లేని వారు ఇంకెందరో పెన్షన్ తమకూ ఇవ్వాలని ఇబ్బందులకు గురి చేస్తారన్నారు. కావున వాటి మీద దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రాబోవు ఏడాదిలోపు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల సమస్య తీరుతుందని.. అత్యంతవసరమైనవి తన దృష్టికి తెస్తే తక్షణమే నిర్మాణం చేపట్టేలా చూస్తానని పేర్కొన్నారు.

## మద్యం మత్తులో కాలువలో పడి వ్యక్తి మృతి

పాల్వంచ క్రైం, నవంబర్ 4 - ప్రభాతవార్త:



మద్యం సేవించిన మత్తులో పొలానికి వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు కాలు జారి పక్కనే కాలువలో పడి మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. మండలానికి చెందిన సత్యం (49) మద్యానికి బానిసై తరచూ భార్య ఆదిలక్ష్మీతో గొడవ పడేవాడు. అయితే సోమ వారం ఉదయం తనకు మద్యా నికి డబ్బులు ఇవ్వాలని భార్యతో చెప్తే తన వద్దలేవని మణుగూరులో బంధువుల ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి భార్య వెళ్లిపోయింది. అయితే మద్యం మత్తులో పొలానికి వెళ్లిన సత్యం కాలుజారి పక్కన ఉన్న కాలువలో పడి మరణించాడు. పక్క పొలం వారు చూసి అతని భార్యకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి చూసి పోలీసులకు తెలిపారు. తన భర్త మరణం పట్ల ఎలాంటి అనుమానాలు లేవని, మద్యం మత్తులో కాలుజారి పడి మృతి చెంది ఉంటాడని భార్య ఫిర్యాదులో పేర్కొంది. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## విద్యార్థులకు పరీక్షప్యాడ్‌లు, పుస్తకాలు పంపిణీ

దుమ్ముగూడెం,నవంబర్4,ప్రభాతవార్త :

దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి గణిత శాస్త్ర అధ్యాపకుడు లక్ష్మీనగరం గ్రామానికి చెందిన బాల ఎల్లయ్యరెడ్డి, పరీక్ష ప్యాడ్‌లను పుస్తకాలను పంపిణీ చేశారు. పాల్వంచలో గణిత అధ్యాపకుడిగా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన పూర్వ విద్యార్థి ఎల్లయ్యరెడ్డి ఆర్థిక సహాయంతో పరీక్ష ఫ్యాడ్‌లను గణితం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రాల మాదిరి ప్రశ్నాపత్రాల పుస్తకాలను పాఠశాల హెచ్.ఎం.రామారావు చేతులమీదుగా 30 మంది విద్యార్థులకు అందించారు.




# పాఠశాల ప్రగతికి మూలం ఉపాధ్యాయులే

## -కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు

*దుమ్ముగూడెం,నవంబర్4,(ప్రభాతవార్త) :* దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలలు ప్రగతికి మూలం ఆ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులేనని, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలో ఉన్న 25 పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులతో నర్సాపురం ఉన్నత పాఠశాలలో సోమవారం ఒక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ... కాంప్లెక్స్ పరిధిలో ఉన్న ఉపాధ్యాయుల పనితీరు పాఠశాలల ప్రగతికి



మూలమని ఉపాధ్యాయులు మరింత అంకిత భావంతో పాఠశాలలో గుణాత్మకమైన విద్య సాధనతోపాటు పాఠశాలలోని మౌళిక సదుపాయాల అభివృద్ధిలో దృష్టి సారించి విద్యార్థులను అన్ని రంగాలలో ముందుకు తీసుకుని వెళ్ళాలని ఆయన ప్రధానోపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరి కే.దశంబాబు మాట్లాడుతూ ... ఇటీవల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు పాఠశాలల సందర్శన, ఉపాధ్యాయులకు ఎంతో మనోధైర్యాన్ని కల్పించిందని, భవిష్యత్తులో విద్యార్థులు, విద్యలో మంచి ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు అందరూ కృషి చేస్తామని తెలిపారు. కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులందరూ కలిసి కాంప్లెక్స్ స్థాయిలో స్పోర్ట్స్ డే నిర్వహించి విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్ జీ.దుర్గారావు, నిశ్చల్‌కుమార్, బి.రాంబాబు, వి.రాంబాబు, ఆర్.నాగరాజు, ఎస్.శ్రీనివాస్, కే.చిట్టిబాబు, వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేపై శిక్షణ

*దుమ్ముగూడెం,నవంబర్4,(ప్రభాతవార్త) :*



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక ఆర్థిక విద్యాఉపాధి కులసమగ్ర సర్వే (ఎస్ఈఈఎస్) సర్వేపై దుమ్ముగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ ... ప్రభుత్వ ఉత్తర్వులు సర్వే ఉద్దేశ్యం, సర్వే నిర్వహణ, సర్వేఫారం పూర్తి చేయుట తదితర అంశాలపై ఎంజురేటర్‌లకు ప్రొజెక్టర్ సహాయంతో అవగాహన కల్పించారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని టీచర్‌లకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రామకృష్ణ, ఎంఈవో సమ్మయ్య, ఏవో నవీన్‌కుమార్, మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

### -పంట పొలాలను, ఏకలవ్యపాఠశాల, పీహెచ్‌సీను సందర్శించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

*దుమ్ముగూడెం,నవంబర్4,(ప్రభాతవార్త) :* భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు సోమవారం దుమ్ముగూడెం మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. తొలుత మండల పరిధిలోని కే.వీరభద్రాపురం, కేశవపట్నం గ్రామాలను సందర్శించి ఆ గ్రామాలకు చెందిన రైతుల విజ్ఞప్తి మేరకు పంట పొలాలను పరిశీలించారు. తాలిపేరు నీటి కాలువ కింద గ్రామాల్లో సుమారు 250 ఎకరాలకు సాగునీరు అందే విధంగా నీటి కాలువలకు పూడిక తీత, కాలువ వెడల్పు పనులు చేపట్టాలని, స్థానిక ఎమ్మెల్యేకు రైతులు విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని రైతులకు సాగునీరు అందేలా ప్రయత్నిస్తానని రైతులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, లంకా శ్రీనివాసరావు, మట్టా శివాజీ, వెంకన్నరాజు, దర్సి సాంబశివరావు, ఉయికా చంద్రయ్య, సోడి చంటి, కణితి సమ్మయ్య, పలువురు రైతాంగం పాల్గొన్నారు.

-ఏకలవ్య పాఠశాల సందర్శన : లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఏకలవ్య పాఠశాలను ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఏకలవ్య పాఠశాలకు చెందిన విద్యార్థులు అనారోగ్యం పాలు అవ్వడంతో వివిధ శాఖల అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అక్కడ స్థితిగతులపై పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు శుభ్రమైన నీరు, ఆహారాన్ని అందించాలని ఆయన ఆదేశించారు. అనంతరం పక్కనే ఉన్న కే.రేగుబల్లి 1 గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి అందులో చదువుతున్న విద్యార్థినిలకు కల్పిస్తున్న వసతులు, ఆరోగ్య పరిస్థితులపై సిబ్బందిని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన విద్యను అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం నర్సాపురం పీహెచ్‌సీను సందర్శించి పీహెచ్‌సీలో రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి నర్సాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.సుభాష్‌ను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీకు వచ్చిన రోగులను ఎమ్మెల్యే పలకరించి ఆరోగ్య సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.



## భక్తిశ్రద్ధలతో కార్తీకసోమవారం పూజలు

*దుమ్ముగూడెం,నవంబర్4,(ప్రభాతవార్త) :*



కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలంలోని పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే పవిత్ర గోదావరి నదిలో స్నానమాచరించి నదితీరం వద్ద ఉన్న దేవాలయాలు, పర్ణశాల, దుమ్ముగూడెం, లక్ష్మీనగరం తదితర గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం, దుమ్ముగూడెంలోని శ్రీఆత్మారామచంద్రస్వామి వారి దేవాలయం, లక్ష్మీనగరంలోని శ్రీదాసాంజనేయస్వామి వారి దేవాలయం, సీతారాంపురంలోని శివాలయం, కాళికాదేవి ఆలయంలో శ్రీకాళీమాత దేవాలయం, తదితర దేవాలయాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.55వేల విరాళం

### -నాన్‌వెజ్ మార్కెట్ వ్యాపారులను అభినందించిన ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్

*భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త) :*



భద్రాచలం పట్టణంలో ఇటీవల ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ విస్తృతంగా పర్యటిస్తూ దుకాణ సముదాయాలు, పలు కాలనీల వద్ద వ్యాపారస్తులు, ప్రజలకు సీసీ కెమెరాల ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం నాన్‌వెజ్ మార్కెట్‌లోని వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రూ.55వేల విరాళాన్ని ఎస్సై మధుప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మధుప్రసాద్ మాట్లాడుతూ ... వారంలోపు చికెన్‌షాపుల కూడలల్లో సీసీ కెమెరాలు అమర్చే ప్రక్రియ పూర్తి చేస్తామని వ్యాపారస్తులకు హామీ ఇచ్చారు. సీసీ కెమెరాలు అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడంలో, దొంగతనాలు జరిగినప్పుడు సకాలంలో ఛేదించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. స్వచ్ఛందంగా సకాలంలో ముందుకు వచ్చి విరాళం అందజేయడం అభినందనీయమని వ్యాపారస్తులను కొనియాడారు.

## శ్రీనివాస్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

*బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):* మండల పరిధిలోని అంజనాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తేజావత్ శ్రీనివాస్ నాయక్ కొన్ని రోజుల క్రితం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం శ్రీనివాస్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆర్థిక సాయం అందించారు. మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వ పెద్దపీట

### -పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంఎల్ఏ పాయం

*బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):*



రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో వ్యవసాయ మార్కెట్ సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బూర్గంపహాడ్ మండలంలో రైతులు పత్తి పంటను ఎక్కువగా సాగు చేయడం జరుగుతుందని, సీసీఐ కేంద్రం ఏర్పాటుతో రైతులకు ఇబ్బందులు తొలగుతాయని అన్నారు. రైతుల సమక్షంలో సీసీఐ కేంద్రాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, పత్తిని అమ్ముకోవాలని సూచించారు. రైతులకు 2024-2025 సంవత్సరానికి సంబంధించి ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు రూ.7581 కేటాయించడం జరుగుతుందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతుల పక్ష విపేక్షత చూపొద్దని అధికారులకు సూచించారు. అధికారులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

*బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):*



బూర్గంపహాడ్ మండల పర్యటనలో భాగంగా మండలానికి చెందిన 9 మందికి సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.2లక్షల 85వేల విలువ గల చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు ఆపద కాలంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక చేయూతలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న బీఎన్ఆర్‌కి పూర్వ విద్యార్థుల అభినందనలు

*సారపాక, (ప్రభాతవార్త):*




అంతర్జాతీయ స్థాయిలో ఘన కీర్తిని పొంది అత్యంత ప్రతిష్టాత్మకమైన గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రముఖుల చేతుల మీదుగా స్వీకరించిన సందర్భంగా సోమవారం బీఎన్ఆర్‌కు బ్రిలియంట్ పూర్వ విద్యార్థులు అభినందనలు తెలియజేశారు. ముున్ముందు కూడా మరెన్నో అత్యున్నత పురస్కారాలను పొందాలని ఆనందిస్తూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నెమ్మికంటి రమేష్, ఇమ్మడి మనోజ్, గొల్లపూడి శ్రీరామ్, సయ్యద్ ఆఫ్రోజ్ ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు



కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 4 - ప్రభాతవార్త:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆనందఖని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న అండర్ 17 బాలబాలికల రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు సోమవారం రాత్రి ముగిశాయి. టీం ఛాంపియన్‌షిప్, వ్యక్తిగత అంశాల్లో జరిగిన ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. టీం ఛాంపియన్‌షిప్ విభాగంలో హైదరాబాద్ బాల బాలికల జట్టు అద్భుతమైన ప్రతిభను కనపర్చి టీం ఛాంపియన్స్‌గా నిలిచారు. ద్వితీయ స్థానంలో రంగారెడ్డి బాలబాలికల జట్లు నిలవగా బాలికల టీం ఛాంపియన్‌షిప్‌లో తృతీయ స్థానాన్ని ఆతిధ్య ఖమ్మం జట్టు నిలిచింది.ఇ బాలుర విభాగంలో టీం ఛాంపియన్‌షిప్ విభాగంలో నిజామాబాద్ జట్టు తృతీయ స్థానం సాధించింది. వ్యక్తిగత బాలుర సింగిల్స్ విభాగంలో హైదరాబాద్‌కు చెందిన జతిన్ దేవ్ ప్రథమ స్థానం సాధించగా తరుణ్ ద్వితీయ స్థానం సాధించాడు. తృతీయ స్థానాన్ని రంగారెడ్డికి చెందిన అరుష్‌రెడ్డి సాధించాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పోటీల పరిశీలకులు మామిడి సంతోష్, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వాసిరెడ్డి నరేష్‌కుమార్, పామర్తి శ్రీనివాస్, సుధీర్, మంజుల, సాంబమూర్తిలు పాల్గొన్నారు.,

## శ్రీనిధి రుణాలకు బీమా సౌకర్యాన్ని
### కల్పించి మహిళల కుటుంబాలకు భరోసా ఇవ్వాలి



కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 4 - ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన శ్రీనిధి రుణాలకు బీమా, ప్రమాద బీమా కల్పించడం ద్వారా మహిళలకు భరోసా కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో డీఆర్‌డీవో ఆధ్వర్యంలో జిల్లాలోని సీసీలు, ఏపీఎంలు, డీపీఎంలకు శ్రీనిధి రుణాలపై ప్రభుత్వం కల్పిస్తున్న జీవితబీమా, ప్రమాద బీమాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీనిధి జోనల్ మేనేజర్ శ్రీనివాసరావు రుణాలపై బీమా నమోదు చేసుకోవాలి, బీమా నమోదుకు కావాల్సిన పత్రాలు, బీమా అనుమతులు తదితర వివరాలను సభ్యులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ఆయన మాట్లాడుతూ... శ్రీనిధి మహిళా సంఘాలకు ఇచ్చే రుణాలపై బీమా సౌకర్యాన్ని కల్పించడం ఉపయోగకరమని అన్నారు. రుణాలు తీసుకున్న మహిళలకు ఏమైనా కారణాలు చేత చనిపోయినట్లైతే వారు తీసుకున్న రుణాలు ఇప్పటి వరకు బ్యాంకు వారు వారి కుటుంబ సభ్యుల నుంచి వసూలు చేసేవారని, దీని ద్వారా కుటుంబ సభ్యుల మీద భారం పడేదని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీమా పథకం ద్వారా ఆ రుణం మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. బీమా ద్వారా మహిళల కుటుంబాలకు ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని అన్నారు. దీనిపై అన్ని మహిళా సంఘాలకు అవగాహన కల్పించాలని, ప్రతీ ఒక్కరూ బీమాను తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్‌డీవో నీలయ్య, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ఉషారాణి, లీడ్ బ్యాంకు మేనేజర్ రాంరెడ్డి పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరగకుండా పశువుల కొమ్ములకు రేడియం స్టిక్కరింగ్

జూలూరుపాడు, నవంబర్ 4 - ప్రభాతవార్త:



మండల కేంద్రంలో గేదెలు, ఆవులు, ఎద్దుల కొమ్ములకు జూలూరు పాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రాణా ప్రతాప్‌ల ఆదేశాల మేరకు రేడియం స్టిక్కరింగ్‌ను అతికించారు. రాత్రి వేళల్లో పశువులు రోడ్ల మీద వదిలేయడం వల్ల రోడ్ల మీద ప్రయాణించే వాహనదారులకు ఈ పశువులు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటి నివారణ కోసమే ఈ ఆలోచన చేసినట్లు చెప్పారు. యజమానులు తమ పశువులను రోడ్లపై వదిలేయవద్దని అన్నారు.

## పకడ్బందీగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

చండ్రుగొండ, నవంబర్ 4 - ప్రభాతవార్త:



ఈ నెల 6వ తేదీ నుంచి చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు పకడ్బందీగా చేయాలని జెడ్పీ సీఈవో, అశ్వారావుపేట నియోజకవర్గ కుటుంబ సర్వే నోడల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆదేశించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. మండలంలో 58 గ్రామాలు ఉన్నాయని, ప్రతీ ఇంటింటికి వెళ్లి సర్వేను చేయాలని, ప్రతీ రోజూ మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సర్వే చేయాలని, 6,7,8 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి కుటుంబాల నిర్ధారణ చేపడతామని, తర్వాతనే కుటుంబాల సర్వే చేస్తామన్నారు. రోజుకి పది ఇండ్లను మాత్రమే సర్వే చేస్తారని, మొత్తం మూడు వారాల్లో సర్వే ప్రక్రియ పూర్తి అవుతుందని అన్నారు. సర్వేకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని అన్నారు.

## ఉద్యమకారులకు పింఛన్, ఇండ్లు, కనీస సౌకర్యాలు కల్పించాలి



చండ్రుగొండ, నవంబర్ 4 - ప్రభాతవార్త:
తెలంగాణ మలిదశ ఉద్యమ కారులకు ప్రభుత్వం పింఛన్, ఇండ్లు, కనీస సౌకర్యాలు కల్పించాలని ఉద్యమకారులు తహసీల్దార్‌ను కోరారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందించారు. చండ్రుగొండ మండలంలో ఉన్న తెలంగాణ మలి దశ ఉద్యమ కారులకు పక్కా గృహాలు, స్వతంత్ర ఉద్యమకారులకు ఇచ్చిన విధంగా కనీస సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంగయ్య, జాఫర్, ఉమర్, అర్జున్, రమేష్, భద్రు, చిన్నా, కిషన్‌లు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలల్లో ఒలంపియాడ్

కొత్తగూడెం, నవంబర్ 4 - ప్రభాతవార్త:



సింగరేణి పాఠశాలల్లో విద్యార్థుల్లో సామర్థ్యత పెంచేందుకు, పోటీతత్వాన్ని ఎదుర్కొనేలా తీర్చిదిద్దేందుకు ఒలంపియాడ్స్ ప్రవేశపెట్టడానికి సోమవారం సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యాలయంలో కార్యదర్శి గుండా శ్రీనివాస్ భారతదేశంలో ఒలంపియాడ్స్ నిర్వహించే ప్రముఖ సంస్థ యూనిఫైడ్ కౌన్సిల్ ప్రతినిధి శ్రీధర్‌తో చర్చించారు. సంస్థ వ్యాప్తంగా ఉన్న సింగరేణి పాఠశాలల్లో విద్యార్థుల్లో పోటీతత్వాన్ని ఎదుర్కొనేలా తీర్చిదిద్దేందుకు, పోటీ పరీక్షల్లో విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయడానికి ఒలంపియాడ్స్ ప్రవేశపెట్టేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, ఇందుకోసం కొత్తగూడెం,ఒ భూపాలపల్లి, శ్రీరాంపూర్ పాఠశాలల హెచ్ఎంలతో ఒక కమిటీని వేయడం జరిగిందని అన్నారు.,

## రెసిడెన్షియల్ హోటళ్లను తనిఖీ చేసిన జడ్జి

కొత్తగూడెం లీగల్, నవంబర్ 4 - ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాల



మేరకు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన క్యాంపెన్‌లో భాగంగా సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి స్థానిక కొత్తగూడెంలోని సూపర్‌బజార్‌లో ఉన్న రెసిడెన్షియల్ హోటళ్లను, లాడ్జీలను ఆకస్మిక తనిఖీ చేశారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే బాల కార్మిక చట్టం ప్రకారం యజమానిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఆమె వెంట అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహ్మద్ షర్ఫుద్దీన్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నిరంజన్‌రావు, న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**


## వీకే 7, జీకేవోసీపీ, రొంపేడు ఓసీపీ కోసం ఛలో న్యూఢిల్లీ...

కొత్తగూడెం, నవంబర్ 4 - ప్రభాతవార్త:



వీకే 7 ఇంక్లైన్, జీకేవోసీల ఎక్స్‌టెన్షన్ మరమ్మతులకై త్వరలో మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ అండ్ ఫారెస్ట్ భూపేందర్ యాదవ్‌జీని న్యూఢిల్లీలో కలవనున్నాయని సింగరేణి కాలరీస్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వరరావు అన్నారు. తనతో పాటు 50 మంది ప్రతినిధుల బృందంతో కలిసి స్టేజ్2కు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తామని అన్నారు. గతంలో వీకే 7, జీకేవోసీల ఎక్స్‌టెన్షన్ విషయంలో దాదాపు 2 సంవత్సరాలు పెండింగ్‌లో ఉన్న ఫైల్స్‌ను 22.9.23 నాడు 25 మంది ప్రతినిధుల బృందంతో న్యూఢిల్లీ వెళ్లి త్వరగా వీకే 7, జీకేవోసీ, ఇల్లెందు రొంపేడు ఓసీలకు పర్మీషన్‌లు ఇవ్వాలని భూపేందర్ యాదవ్‌జీని కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగిందని అన్నారు. దాని పర్యవసానమే అక్టోబర్ 2024 సంవత్సరంలో వీకే 7, జీకేవోసీలకు స్టేజ్1 పర్మీషన్ రావడం జరిగిందని, ఈ స్టేజ్1కు పర్మీషన్ రావడం సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కృషి ఫలితంగానే అని సగర్వంగా తెలియజేస్తున్నామన్నారు. అతి త్వరలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను కలిసి అనుమతులు రావాలని కోరుతూ అసోసియేషన్ తరపు నుంచి తమవంతుగా న్యూఢిల్లీకి వెళ్లి విజ్ఞప్తి చేశామని, అనుమతులు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిమిడి మల్లేష్, పొనుగంటి అంకుష్, మోరె రమేష్‌కుమార్, మొగిలిపాక రవి, సుదర్శన్, గజ్జి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## మమత క్లీనిక్‌ను సీజ్ చేసిన వైద్య ఆరోగ్యశాఖ



కొత్తగూడెం టౌన్, నవంబర్ 4 - ప్రభాతవార్త:
అర్హతకు మించి వైద్యం చేస్తున్న మమత అర్హ మొలల క్లీనిక్ నిర్వాహకుడిపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్‌కు అందిన ఫిర్యాదు మేరకు డీఎంహెచ్‌వో ఆదేశాలతో పీవో డాక్టర్ మధువరన్, డిప్యూటీ డెమో ఫైజ్ మొహియుద్దీన్, డాక్టర్ సుందర్ జిల్లా కేంద్రంలోని 30వ వార్డు మధురబస్తీలో ఉన్న మమత అర్హమొలల క్లీనిక్‌ను ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో సదరు నిర్వాహకులు ఎటువంటి అనుమతులు లేకుండా క్లీనిక్‌ని నిర్వహిస్తూ అధిక మోతాదులో స్టెరాయిడ్స్‌ను వాడుతూ ఫైల్స్ సమస్యతో బాధపడుతున్న వారి శస్త్ర చికిత్సకు అవసరమైన అన్ని రకాల పనిముట్లు ఉండటం గమనించిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు క్లీనిక్‌ను సీజ్ చేసి సదరు నిర్వాహకుడిపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతి లేకుండా బోర్డులు ఏర్పాటు చేసినా, అర్హతకు మించి వైద్య చికిత్సలు చేసినా చట్ట విరుద్ధమని, అలాంటి వారిపై కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

## ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 4 - ప్రభాతవార్త:
ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులందరూ ఈ నెల 6వ తేదీ లోపు ఓటుకు ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు ఫారం 19ని నింపాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకునే ఉపాధ్యాయులు వెబ్‌సైట్ ద్వారా చేసుకోవచ్చని అన్నారు.

# ప్రజావాణి ధరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి:కలెక్టర్



*కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 4 - (ప్రభాతవార్త):*
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతీ ధరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా ధరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని నివాసం ఉంటున్న వికలాంగుడైన ఆగుళ్ల మల్లేశం లోగడ వికలాంగుల కోటా కింద ప్రభుత్వం తనకు టెలిఫోన్ బూత్ మంజూరు చేసిందని, ఇప్పుడు ఆ బూత్ నడవడం లేదని, రైతుబజార్‌లో తనకు ఓ గదిని కేటాయించాలని కోరారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని గట్టాయిగూడెం ఏడవ వార్డులో ఉన్న కాల్వ సూర్యకాంతమ్మకు తనకు న్యాయం చేయాలని కోరారు. ఇల్లెందు నియోజకవర్గం కామేపల్లి మండలం ఊటుకూరు గ్రామంలో నివసిస్తున్న వడ్లకొండ బిక్షం తనకు మూడు ఎకరాల పోడు భూమి ఉందని, పట్టా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి వేతనాలు చెల్లించకపోతే సమ్మెకైనా సిద్ధమే



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 4 - (ప్రభాతవార్త):*
మినీ టీచర్ నుంచి మెయిన్ టీచర్‌గా అప్ గ్రేడ్ అయి ప్రమోషన్ పొందిన అంగన్‌వాడీ టీచర్ల విషయంలో పూర్తి జీతాలు అమలు చేయకుండా ప్రభుత్వం మాట తప్పినందువల్లనే పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యను పరిష్కారం చేయకపోతే సమ్మె చేయడానికి కూడా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు సిద్ధమేనని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రమోషన్ పొందిన అంగన్‌వాడీ టీచర్లకు పూర్తి వేతనాలు చెల్లించాలని, హెల్పర్ పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్, హెల్పర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా చేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారి మాట్లాడుతూ... సమస్యను పరిష్కారం చేయకుండా స్త్రీ శిశు సంక్షేమశాఖా మంత్రి సీతక్క అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మంత్రి దృష్టికి అధికారుల దృష్టికి ఎన్నిసార్లు సమస్యను తీసుకెళ్లినా వారికి చీమ కుట్టినట్లు కూడా లేదని పేర్కొన్నారు. 66 ఆర్థిక శాఖలో అప్‌డేట్ కాలేదని సమాధానం చెప్తున్న అధికారులు ఆర్థిక శాఖ ఏమైనా ఆకాశంలో ఉందా, లేక పక్క దేశంలో ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్ర సచివాలయంలోనే ఆర్థిక శాఖ ఉందని అదే సచివాలయంలోనే సీఎం, ఆర్థిక మంత్రి, స్త్రీ శిశు సంక్షేమశాఖా మంత్రి ఉంటున్నారని అన్నారు. ఇప్పటికైనా మోసకారి మాటలు కట్టిపెట్టి అంగన్‌వాడీ టీచర్లకు పూర్తి జీతాలు చెల్లించాలని, హెల్పర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, సత్య, విజయశీల, కృష్ణవేణి, సూరమ్మ, భాను, సావిత్రి, లక్ష్మీ పాల్గొన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

*చండ్రుగొండ, నవంబర్ 4 - (ప్రభాతవార్త):*
మండలంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు కోరారు. చండ్రుగొండ తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంఘం నాయకులు మూడ్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ... మండలంలో పూర్తిగా గిరిజనులు నివసిస్తున్నారని, పూర్తి ఏజెన్సీ ప్రాంతం కటిక పేదరికంలో బ్రతుకుతున్నారని, 70 శాతం మంది గిరిజనులకు ఇండ్లు లేకుండా బ్రతుకుతున్నారని అన్నారు. దాదాపు ఇండ్లు స్థలాలు ఉండి ఇండ్లు కట్టే స్థోమత లేక గుడిసెలు వేసుకొని బ్రతుకుతున్నారని, ఇండ్లులేని వారికి ఖచ్చితంగా ఇళ్లు ఇవ్వాలని కోరారు.

# రైతుల పంటలకు ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలి




*పాల్వంచ టౌన్, నవంబర్ 4 - (ప్రభాతవార్త):*
రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ అనుబంధ అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలపై ప్రదర్శన, ధర్నా నిర్వహించిన అనంతరం కలెక్టరేట్‌లో డిమాండ్లతో కూడిన వినత ఇవత్రాన్ని అందించారు. అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రంగారెడ్డి, గుమ్మడి నర్సయ్యలు మాట్లాడుతూ... రైతులు ఆరుగాలం కష్టపడి అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పంటలు పండిస్తే చేతికి వచ్చే సమయానికి గిట్టుబాటు ధర లేకపోవడం, ప్రభుత్వాలు రైతాంగ పంటలను నేరుగా కొనుగోలు చేయకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోయి దళారుల మోసాలకు గురై కనీసం పంట పెట్టుబడి కూడా తీరక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముద్దా బిక్షం, నూపా భాస్కర్, కల్లూరు కిషోర్, బుర్ర వెంకన్న, బానోత్ ధర్మ, నాగేశ్వరరావు, నిమ్మల రాంబాబు, గోపాలరావులు పాల్గొన్నారు.

## తోగ్గూడెం మైనింగ్ క్వారీలను నిషేధించాలి



*పాల్వంచ టౌన్, నవంబర్ 4 - (ప్రభాతవార్త):*
పాల్వంచ ఏజెన్సీ తోగ్గూడెంలో చట్ట విరుద్ధంగా నడుస్తున్న క్వారీల నిర్వహణ ప్రజలకు ప్రాణాంతకంగా మారిందని సేవాలాల్ సేనా నాయకులు ఆందోళన వ్యక్తం చేసింది. మండల అధ్యక్షుడు జర్పుల పరమేష్ సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఏజెన్సీ చట్టాలను కాదని తోగ్గూడెంలో గిరిజనేతర వ్యవస్థ బహిరంగ దోపిడీకి పాల్పడుతోందని, అనుమతులను ధిక్కరించి భారీ బ్లాస్టింగ్ చేపట్టడంతో ఇల్లు బీటలు వారి ప్రజలు అనారోగ్యాలబారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## నూతన ప్రెస్‌క్లబ్ భవనం ప్రారంభోత్సవం

*ములకలపల్లి, నవంబర్ 4 (ప్రభాతవార్త):*



ములకలపల్లి నూతన ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పోతుగంటి క్రాంతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్, ఎన్ఆర్ఐ తాండ్ర వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు కలిసి ప్రారంభించారు. తాండ్ర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బాధిత, పీడిత ప్రజల గొంతుకై ప్రజా సమస్యలు బయటి ప్రపంచానికి తెలిసేలా చేసి పరిష్కారం చూపెట్టే వారే జర్నలిస్టులు అని అన్నారు. తన తండ్రి స్వర్గీయ తాండ్ర నారాయణరావు జ్ఞాపకార్థం ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి చేసిన విరాళాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రెస్‌క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా అతిథులను ప్రెస్‌క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీయుజె జిల్లా అధ్యక్షుడు ఇ ఉదయ్‌కుమార్, రాష్ట్ర నాయకులు జనుముల రమేష్, టీయుజె టీజేఫ్ రాష్ట్ర నాయకులు చంద్ర నర్సింహారావు, సీనియర్ జర్నలిస్టులు ఉస్మాన్‌ఖాన్, సుభాని, కొండలరావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ప్రసాద్, దమ్మపేట మాజీ జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బత్తుల అంజి, మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, పలు రాజకీయ పార్టీల నాయకులు, పలు మండలాల ప్రెస్‌క్లబ్ సోదరులు, ములకలపల్లి మండల పాత్రికేయులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చండ్రుగొండ**

## బీజేపీ నేత చిలుకూరి రమేష్ ఇంటిపై సోలార్ సూర్యఘర్ ఏర్పాటు

*జూలూరుపాడు, నవంబర్ 4 - (ప్రభాతవార్త):*



మండలంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ ఇంటిపైన గృహ విద్యుత్ కోసం ప్రధానమంత్రి సూర్యఘర్ ముక్తి బిజిలీ యోజన పథకం కింద మంజూరైన టాటా త్రీ వాట్ సోలార్ ప్లాంట్‌ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, రాష్ట్ర నాయకుడు తాండ్ర వినోద్‌రావులు ప్రారంభించారు. సోలార్ విద్యుత్‌ను ఉపయోగించడం ద్వారా కార్బన్‌డై ఆక్సైడ్ తగ్గుతుందని, రాబోయే కాలంలో బొగ్గు ఉత్పత్తులు తగ్గుతున్నాయని, ఉచితంగా సూర్యరష్మి నుంచి విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, ప్రధానమంత్రి మోదీ సోలార్ విద్యుత్ ప్లాంట్ పెట్టుకున్న వారికి రూ.78 వేలు సబ్సిడీ అందిస్తున్నారని, ప్రస్తుత పరిస్థితుల్లో సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్యాం రాథోడ్, కోటేశ్వరరావు, చంద్రశేఖర్, సిరిపురం ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



*పాల్వంచ టౌన్, నవంబర్ 4 - (ప్రభాతవార్త):*
రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బూర్గంపాడు మండలంలోని లక్ష్మీపురం గ్రామంలోని అనుశ్రీ ఇండస్ట్రీస్ జిన్నింగ్ మిల్‌లో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అతిథిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ... ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్ ద్వారా పత్తి కొనుగోలు చేస్తుందని, 2024-25 సంవత్సరంలో పత్తి క్వింటాలుకు 7521 మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేస్తుందని అన్నారు. పత్తి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ సందర్భంగా పాయం వెంకటేశ్వర్లును కొత్వాల సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రామారావు, వాసుదేవరావు, కొండం వెంకన్న, వై.వెంకటేశ్వర్లు, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, చాంద్‌పాషాలు పాల్గొన్నారు.

## మెస్ ఛార్జీలు పెంపుపట్ల హర్షం

*పాల్వంచ టౌన్, నవంబర్ 4 - (ప్రభాతవార్త):*



నియోజకవర్గంలోని నవభారత్ మైనార్టీ గురుకుల పాఠశాలలో మెస్‌ఛార్జీలు పెంపు పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా నరేష్ నాయక్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. విద్యార్థులు, విద్యార్థి నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమ గురుకులాలు వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఇక నుంచి ప్రజాపాలనలో నాణ్యమైన పౌష్టికాహారం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జినుగ అరుణ్, భూక్యా కల్యాణ్, అఖిల్, మహేష్, సమీర్‌లు పాల్గొన్నారు.

# యువత ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

- విద్యా,ఉద్యోగ అవకాశాలపై సూచనలు

-'సిటిఇ' సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

మధిర,నవంబర్4(ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతంలో ఉన్న విద్యార్థులు యువత విశ్వవ్యాప్త ఉపాధి అవకాశంగా ఉన్న ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ పై అవగాహన కలిగి ఉండాల్సి న అవసరం ఉన్నదని కౌన్సి ల్‌ఫర్‌సిటిజన్‌రైట్స్ ఆధ్వర్యంలో సెంటర్‌ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ సంస్థ డైరెక్టర్ మంచికట్ల అనిల్‌కుమార్ అన్నారు. సోమవారం సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీనిధి డిగ్రీకళాశాల విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ రంగం, విద్యావకాశాలు, కోర్సు లు, ఉపాధిని పొందేందుకు ఉపయోగపడే కోర్సు లు,




వాటి ద్వారా ఎలాంటి ప్లేస్‌మెంట్‌లను పొందవచ్చునన్న అంశాలపై వివరణాత్మకంగా వివరించారు. ప్రతి ఒక్క విద్యార్థి సాఫ్ట్‌వేర్‌గా ఉపాధిని పొందాలన్న ఆకాంక్షలను కలిగి ఉంటారన్నారు. కాని ఎలాంటి కోర్సు లను అభ్యసించడం ద్వారా ఉపాధిమార్గాలను సుగమం చేసుకోవచ్చన్న ఆలోచనలకు తమ సంస్థ ద్వారా మార్గనిర్ధేశనం చేయడం జరుగుతుందన్నారు. గడిచిన 15ఏళ్ళకాలంగా వేలాది మంది విద్యార్థులకు శిక్షణను ఇవ్వడం తో పాటు ఉపాధికి సంబందించి సాఫ్ట్‌వేర్ సంస్థలలో అవకాశాలకు కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో ఉన్న అలోచనలను ఆకాంక్షలను నెరవేర్చుకునేందుకు శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈమేరకు విద్యార్థులకు వారిలో ఉన్న నిపుణతకు సంబందించి తక్షణ పరిక్షను నిర్వహించారు. ఈకార్యక్రమంలో సంస్థ మేనేజర్ బింగిరాజేష్, జిల్లా కో-ఆర్డినేటర్ కోటారవిచంద్రభూపాల్ ఉన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## మెస్ ఛార్జీల పెంపుపట్ల హర్షం



మధిర,నవంబర్4(ప్రభాతవార్త

రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీబిసి మైనార్టీ గురుకులాలలో విద్యార్థులకు మెస్,కాస్మోటిక్ ఛార్జీలను పెంచడం పట్ల తెలంగాణ గురుకులాల పేరెంట్స్ కమిటి హర్షం వ్యక్తంచేసింది. ఈమేరకు సోమవారం మధిర,ఎర్రుపాలెం మండలాలలో ఉన్న మహాత్మాజ్యోతిబాపూలే వసతిగృహంలో, మధిరలోని సాంఘీకసంక్షేమబాలుర వసతిగృహంలో రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీసిఎం మల్లుభట్టివిక్రమార్కల చిత్రపటాలకు సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటాలోకేష్,జిల్లా అధ్యక్షుడు గొల్లమందలశ్రీనివాస్‌లు మాట్లాడుతూ గడిచిన 10ఏళ్ళకాలంగా విద్యార్థుల మెస్‌ఛార్జీలను పెంచేందుకు గత పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేద,బడుగు,బలహీనవర్గాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలోపెట్టుకుని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్,వసతిగృహాల నిర్మాణాలకు నిర్ణయించడం జరిగిందన్నారు. అలాగే ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు మెస్‌ఛార్జీలను,కాస్మోటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా వారికి నాణ్యమైన ఆహారాన్ని అందించడం జరుగుతున్నదన్నారు. ప్రభుత్వం చేపడుతున్న విద్యాసంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు తల్లితండ్రులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా బాద్యులు పొట్టపింజరచిట్టిబాబు,కోతులసుదర్శన్,దర్శికిరణ్,ముత్యాలరాజు,చప్పిడిఅనూషవెంకటరావు,మాతంగిఅనిల్‌కుమార్,సిహెచ్.కోటేశ్వరరావు, రాము,గుడ్డెటిబాబూరావు తదితరులున్నారు.

## 6న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

మధిరరూరల్, నవంబర్ 4, ప్రభాతవార్త:

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల ఆరోతేదీన మధిర ఎస్టీవో కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆసంఘం జిల్లా కార్యదర్శి మీరాఖాన్, మధిర మండల అధ్యక్షుడు టి.సాంబయ్య పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం కావస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు రావల్సిన డీఏ, పీఆర్సీ, ప్రత్యేక ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్, హెల్త్‌కార్డులు అలాగే అన్నిరకాల ఏరియర్స్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధన కోసం ఆరోతేదీన రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని ఆర్డీవో, ఎస్టీవో కార్యాలయాల ఎదుట ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మధిర డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఈ ధర్నా కార్యక్రమంలో పెన్షనర్‌లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం



ఎర్రుపాలెం, నవంబర్ 4, ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచినందుకు హర్షం వ్యక్తం చేస్తూ టీజీపీఏ మండల కమిటీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. సోమవారం స్థానిక గురుకుల పాఠశాలలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం టీజీపీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉమ్మడి ఖమ్మంజిల్లా ఇన్‌చార్జ్ కోట లోకేష్ మాట్లాడుతూ గత 15సంవత్సరాల నుంచి గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచకుండా కాలయాపన చేసినందుకు చాలామంది విద్యార్థులకు పౌష్టికాహారం అందక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని పేర్కొన్నారు. మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచినందుకు సీఎం, డిప్యూటీ సీఎంకు ఎర్రుపాలెం మండల కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీపీఏ మండల అధ్యక్షుడు గూడేటి బాబూరావు, జిల్లా అధ్యక్షుడు గొల్లమందల శ్రీనివాస్, నాయకులు పొట్టపింరజర చిట్టిబాబు, పోతుల సుదర్శన్, ముత్యాల రాజు, చప్పిడి అనూష వెంకట్రావ్, మాతంగి అనిల్‌కుమార్, చాపలమడుగు కోటేశ్వరరావు, సగ్గుర్తి మోహన్‌రావు, ముల్లంగి పూర్ణిమ, ఇనుపనూరి నాగేశ్వరరావు, రవి, ముల్లంగి లాజర్, సగ్గుర్తి ముత్యాలరావు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యనారాయణస్వామి వ్రతాలు

ఎర్రుపాలెం, నవంబర్ 4, ప్రభాతవార్త:

జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు కార్తీకమాసంలోని నాలుగు సోమవారాలు, రెండు ఏకాదశులు, పౌర్ణమిరోజు నిర్వహించటం జరుగుతుందని ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు తెలిపారుర. కార్తీకపౌర్ణమిని పురస్కరించుకొని దేవాలయంలోని శ్రీవారి కోనేరు వద్ద కార్తీక దీపోత్సవం, గంగా హారతి కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని వివరించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



మధిరరూరల్, నవంబర్ 4, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చిలుకూరు, వంగవీడు గ్రామాల్లో ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. చిలుకూరులో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ సీఈవో శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. వంగవీడు గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకేపీ వీవో దర్శి శాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సుష్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, నాయకులు కర్నాటి రామారావు, నిడమానూరి వంశీకృష్ణ, పులిబండ్ల చిట్టిటబాబు, రావిరాల సత్యనారాయణ, ఓబుల శ్రీనివాసరెడ్డి, అయిలూరి సత్యనారాయణరెడ్డి, బండి వెంకటేశ్వర్లు, అయిలూరి జనార్ధన్‌రెడ్డి, ఓబుల లక్ష్మారెడ్డి, సిద్దిపోగు ప్రసాద్, ఏసుపోగు ప్రభాకర్, భూక్యా సక్రు, పస్తం చిరంజీవి, ఓబుల మురళీకృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి,లక్ష్మణ్‌రావు, రైతులు ఇమ్మడి సాంబయ్య, బండారు ఏడుకొండలు, మల్ల శ్రీను, బండారు మల్లిఖార్జున్‌రావు, జడ రాంబాబు, కుక్కమళ్ల సునీల్ పాల్గొన్నారు.

## సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయాలని ఆందోళన

మధిరరూరల్, నవంబర్ 4, ప్రభాతవార్త:



వారంరోజుల క్రితం పత్తి కొనుగోళ్లు ప్రారంభించి అట్టహాసంగా పత్రికా ప్రకటనలతో ప్రచారం నిర్వహించుకొని నేటి వరకు ఒక్క రైతు నుంచి కూడా పత్తిని కొనుగోలు చేయకపోవడం ఏమిటని తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండల పరిధిలోని మాటూరు, ఇల్లెందులపాడు, దెందుకూరు గ్రామాల్లోని జిన్నింగ్‌మిల్లుల్లో ఏర్పాటుచేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతుసంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని, రైతులకు దిగుబడి తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అరకొర పండిన పంటలను తక్కువ ధరకు దళారులకు అమ్ముకోవాల్సి న పరిస్థితి ఏర్పడిందన్నారు. పత్తి మద్దతు ధర రూ.15వేలు ఉంటే రైతుకు గిట్టుబాటు అవుతుందని కానీ ప్రభుత్వం రూ.7521ధర నిర్ణయించి కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం నూతన విధానాలను ప్రకటించి తేమశాతం పేరుతో షరతులు విధించి రైతులకు ఇబ్బంది కలిగించటం సరైంది కాదన్నారు. ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే సీసీఐ పత్తి కొనుగోళ్లు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా నాయకులు మందా సైదులు, పాపినేని రాంనర్స య్య, శీలం నర్సి ంహారావు, పడకంటి మురళీ, తేలప్రోలు రాధాకృష్ణ పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ పొలంబాట అవగాహన

ముదిగొండ నవంబర్ 04, ప్రభాతవార్త :

మేడేపల్లి గ్రామంలో సోమవారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు విద్యుత్ కెపాసిటర్ల వినియోగంపై అవగాహన కల్పించారు. విద్యుత్ ట్రాన్స్ పార్మర్ల వద్ద లైన్ల వద్ద మరమ్మత్తులు ఉన్న ఎడల విద్యుత్ శాఖ సిబ్బందితో పనులు చేసుకోవాలని సూచించారు. విద్యుత్తు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఎలాంటి సమస్యలు ఉన్న అధికారులు , సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ మాజీ సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ పనితీరు పట్ల సిబ్బందిని ప్రశంసించారు. ముదిగొండ ఎం.శ్రీనివాస్ లైన్‌మెన్, వెంకటేశ్వర్లు లైన్‌మెన్, ఇన్స్ పెక్టర్ నాగేశ్వరరావు, గ్రామ ప్రముఖులు గునిగంటి సత్యనారాయణ, కాటేపల్లి శ్రీనివాస్, కుంచం లింగయ్య, దారా నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై న్యాయవిజ్ఞాన అవగాహన సదస్సు

మధిరరూరల్, నవంబర్ 4, ప్రభాతవార్త:

మధిరలోని మహాత్మా జ్యోతిరావ్‌పూలే బీసీ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు హ్యూమన్ రైట్స్ అండ్ లీగల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు. హ్యూమన్ రైట్స్ సభ్యుడు కోట వెంకట్ మాట్లాడుతూ 18సంవత్సరాల్లోపు బాలబాలికలపై అత్యాచారం జరిగితే ఫోక్సో చట్టం కింద జైలుశిక్ష పడుతుందన్నారు. పిల్లలు పనులకు వెళ్లకుండా పాఠశాలలో మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రావణి మాట్లాడుతూ పిల్లలు సమాజంలో చెడు అలవాట్లకు లోనై తమ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని, మనల్ని ఎవరో చూస్తున్నారని కాకుండా మనకి మనం కరెక్ట్‌వేలో వెళ్లాలని సూచించారు.

# రేషన్ కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇండ్లు

**మొదిటి విడతలో ఇచ్చేందుకు నిర్ణయం**
**రెండో విడతనుంచి రేషన్‌కార్డు ఉంటేనే అర్హులు**
**పంచాయతీ కార్యదర్శులు స్థానికంగానే నివాసం ఉండాలి**
**పనిలో నిర్లక్ష్యం వహిచేవారిపై వేటు వేయండి**
**తెలంగాణ రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**తిరుమలాయపాలెం మండలంలోని గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులపై సమీక్ష..**



**కూసుమంచి, నవంబర్ 4 (ప్రభాతవార్త) :** రేషన్‌కార్డు లేకపోయినా మొదటి విడతలో కటికపేదలు, పేదలు ఇలా కేటగిరీల వారీగా పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామాల ముఖ్యనాయకులు, ముఖ్య కార్యకర్తలతో మంత్రి పొంగులేటి సమావేశమయ్యారు. ఆయా గ్రామాలలో నెలకొన్న తాజా పరిస్థితులపై సంబంధిత అధికారులు, నాయకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సమీక్ష అనంతరం మంత్రి మాట్లాడుతూ ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండాలని అప్పుడే స్థానిక స్థితిగతులపై పట్టు కలిగి ఉంటారని పేర్కొన్నారు. గతంలోనూ ఈ విషయాన్ని చెప్పినట్లు గుర్తుచేశారు. వీలైనంత త్వరగా వారు పనిచేస్తున్న గ్రామంలోనే నివాసం ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. గ్రామ కార్యదర్శులపై ఎంపీడీవో పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. గ్రామ కార్యదర్శులు పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా పంచాయతీల పరిధిలో వికలాంగులు, వృద్ధాప్య, వితంతు మొదలగు పెన్షన్‌కు అర్హులైన వారిని గుర్తించాని, అనర్హులకు ఒక్కరికికూడా పెన్షన్ ఇవ్వొద్దని అన్నారు. అర్హులకు ఎంతమందికి ఇవ్వడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పొరపాటున కూడా అనర్హునికి ఇస్తే ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. ఆ అనర్హున్ని ఉదహరిస్తూ అర్హతలేని ఎందరో తమకెందుకు ఇవ్వరని ఇబ్బందులకు గురిచేస్తారన్నారు. కావున వీటి మీద దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రాబోవు ఏడాదిలోపు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీల సమస్య తీరుతుందని అత్యవసరమైనవి తన దృష్టికి తెస్తే తక్షణమే నిర్మాణం చేపట్టేలా చూస్తానని పేర్కొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



**అశ్వాపురం,ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని నెల్లిపాక గ్రామంలో సిసిఐ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రం సోమవారం పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దళారులకు రైతులు పత్తిని విక్రయించ వద్దని సిసిఐ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు..క్వింటాకు రూ.7521 పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ అశ్వాపురం మండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య,నెల్లిపాక సొసైటి చైర్మెన్ తుక్కని మధుసూదన్ రెడ్డి,జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్, ఏడిఏ తాతారావు,ఎఓ సాయి శాంతన్,ఎంపిడివో వర ప్రసాద్, ఎంపిఓ ముత్యాల రావు,వ్యవసాయ శాఖ అధికారలు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలి





**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**
**రైతులకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి**
**రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో గట్టి నిఘా పెట్టాలి**
**ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, నవంబర్ 4, ప్రభాతవార్త:** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో ధాన్యం కొనుగోలుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు ధాన్య కేంద్రాలకు ధాన్యం రావడం మొదలైందని, అధికారులు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు. ఎక్కడా లేని విధంగా సన్న రకాల ప్రోత్సహానికి రూ.500బోనస్ ప్రభుత్వం ఇస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో 14 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు, పక్క రాష్ట్రాల నుండి ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా నిఘా పెట్టాలన్నారు. అధికారులు కేంద్రాల తనిఖీలు చేస్తూ ఉండాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి రిజస్టర్ తనిఖీలు చేయాలని, రైతు స్థానికులా అన్నది చూడాలని ఆయన అన్నారు. టార్పాలిన్లు వచ్చాయా సరిపోను ఉన్నాయా అన్నది చూడాలన్నారు. ఎంత మంది రైతులు ఆ కేంద్రానికి ట్యాగ్ చేసింది చూసి ఆ సంఖ్యకు 10శాతం టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో 1077 టోల్ ఫ్రీ నెంబర్ ప్రదర్శించాలని కొనుగోలు సమస్యలు ఫిర్యాదులకు ఈ నెంబర్ కాల్ చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని ఈ దిశగా విస్తృత సమాచారం చేయాలని కలెక్టర్ అన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం 24గంటల్లోగా రవాణా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఎక్కడ రవాణాలో ఇబ్బంది ఎదురైనా వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని రవాణా కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ధాన్య సేకరణను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అధికారులు ఏ దశలోనూ ఆలక్ష్యం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సేకరణ సవ్యంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, డిఆర్వో రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కంపెనీ క్వార్టర్లకు కౌన్సిలింగ్



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్04:** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కంపెనీ క్వార్టర్లకు జీఎం దుర్గం రామచందర్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక ఎంవీటీసీ కార్యాలయం నందు హౌస్ ఎలాట్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో సీ-2 జనరల్, సీ-2 ఛేంజ్‌ఆఫ్‌క్వార్టర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మణుగూరు ఏరియా పీవీకాలనీలో ఖాళీగా ఉన్న 19 సీ-2 క్వార్టర్లకు 37 మంది ఉద్యోగులు ధరఖాస్తు చేసుకోగా కౌన్సిలింగ్‌లో పాల్గొన్న 34మంది ఉద్యోగుల్లో 19మంది ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్ పర్యవేక్షణలో సీ-2 జనరల్, ఛేంజ్‌ఆఫ్‌క్వార్టర్ల కౌన్సిలింగ్ నిర్వహించి సీనియార్టీ ప్రాతిపధికన ఖాళీగా ఉన్న క్వార్టర్లను అధికారికంగా కేటాయించడం జరిగిందని ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకులు మేకల ఈశ్వర్, ఐఎన్‌టీయూసీ వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, జూనియర్ అసిస్టెంట్ శ్రీయవైష్ణవి, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన డాక్టర్ వాసిరెడ్డి రామనాథం

**ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 4, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024-26న ఖమ్మం పార్లమెంట్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్ రూపంలో గతంలో ఉన్న 2లక్షల నుంచి 5లక్షల వరకు పెంపు జరిగిందన్నారు. కార్యకర్త మరణిస్తే మట్టి ఖర్చులుగా తక్షణ సాయంగా పదివేల రూపాయలను ప్రకటించారు అన్నారు. ఈ సభ్యత్వ నమోదు విధానం అంతా ఆన్‌లైన్ రూపంలో జరుగుతుందని ప్రతి ఒక్కకార్యకర్త తన సెల్‌ఫోన్ ద్వారానే వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చున్నారు. సభ్యత్వ నమోదు చేసే క్రమంలో సలహాలు సూచనల కోసం దగ్గరలోని టిడిపి కార్యాలయాన్ని సంప్రదించాలని అర్థంకాకపోతే ఒక పాస్‌పోటో మరియు ఓటర్ ఐడి లేదా పాత సభ్యత్వం కార్డు తీసుకొని కార్యాలయానికి రావాలని కోరారు. జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు విభేదాలు పక్కన పెట్టి తమ వంతు బాధ్యతగా తమ తమ గ్రామాల్లో అధిక సంఖ్యలో నమోదు కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కనగాల సాంబశివరావు, కొండబాల కర్ణాకర్, కేతినేని హరీష్, మల్లాది హనుమంతరావు, ఆరెం వరలక్ష్మి, రాజరాజేశ్వరి, మందపల్లి రజిని, మల్లంపాటి అప్పారావు, చావా రామారావు, చేకూరి శేఖర్‌బాబు, దోమందుల సామిల్, కాట్రం స్వామి, తేళ్ల చెన్నయ్య, తాత సుధాకర్, నల్లమాస మల్లయ్య, రావుట్ల సత్యనారాయణ, మండల అధ్యక్షులు కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.




## సాంఘీక ఆర్థిక సర్వేపై శిక్షణ

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్04** సాంఘీక ఆర్థిక సర్వేపై స్థానిక హనుమాన్ ఫంక్షన్‌హాలు నందు సోమవారం ఎన్యూమరేటర్లకు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వరరావులు శిక్షణలో భాగంగా సర్వేపై ఎన్యూమరేటర్లకు, సూపర్వైజర్లకు అవగాహన కల్పించారు. నవంబర్ 6 నుంచి 18 వరకు 13రోజుల పాటు సర్వే జరుగనుంది. ఈ కార్యక్రమంలో ఎంఈవో, మున్సిపాలిటీ ఏఈలు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**ఖమ్మం, నవంబర్ 4, ప్రభాతవార్త:**



ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. వైరా మండలం మాటూరిపేట గ్రామానికి చెందిన పానేం స్పందన తాను బిటెక్ చేసి ఇంటి వద్ద ఖాళీగా ఉన్నట్లు, సత్తుపల్లి మైనారిటీ కళాశాల హాస్టల్ నందు అవుట్ సోర్సింగ్ జాబ్స్ ఉన్నాయని నోటిఫికేషన్ వచ్చినట్లు అందులో డేటా ఎంట్రీ ఆపరేటర్‌పోస్ట్ ఇప్పించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన వెంకట సత్యనారాయణ, ఎన్‌హెచ్-365 విస్తరణలో తనకు చెందిన సర్వే నెంబర్ 571లో గల ఇంటి నెం.5-12/1 కోల్పోయినట్లు,సగం మాత్రమే నష్టపరిహారం ఇచ్చారని, పరిశీలించి మిగతా సగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఖమ్మం ఆర్డీవోకు రాస్తూ పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కూసుమంచిమండలం బోటిమీది తండ గ్రామానికి చెందిన డి.రాజేశ్వరి, తనకు డిగ్రీ బిఎస్సీ నర్సింగ్ సీటు ఇప్పించుటకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో చేపడుతున్న ప్రజావాణి కార్యక్రమంలో మండల,గ్రామ పరిధి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి శుక్రవారం ప్రజావాణి దరఖాస్తుల పెండింగ్‌పై సమీక్ష చేయాలని ఆయన అన్నారు. వచ్చే శుక్రవారం కలెక్టరేట్‌లో మహిళా ఉద్యోగినులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం అందరూ ఉద్యోగులకు ఎథిక్స్‌పై అవగాహన కల్పించి ప్రజలతో అధికారులు సిబ్బంది ప్రవర్తనపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ అరుణ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం... వీడేది ఎన్నడు ..?

-లారీల కొద్ది తరలిపోతున్న ధాన్యం

-కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో అధికారుల అలసత్వం

-ప్రతీ ఏడాది ఇదే తంతు

-ఇదే అదునుగా భావించిన దళారీ వ్యాపారులు

-క్వింటాకు రూ.200 నష్టపోతున్న రైతాంగం

-ప్రేక్షక పాత్ర వ్యవహరిస్తున్న మార్కెటింగ్ శాఖ అధికారులు

**చర్ల ప్రభాతవార్త:**

ప్రభుత్వ పట్టింపులేని తనం అధికారుల అలసత్వం వెరసి రైతుల పాలిట శాపంగా మారింది. ధాన్యం సీజన్ ప్రారంభం అయ్యి పదిరోజులు కావస్తున్నా నేటికి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తుంది. ఖరీఫ్ సీజన్ పంట చేతికి వచ్చే సమయం వర్షాభావ పరిస్థితుల కారణంగా ధాన్యం దిగుబడి శాతం తగ్గిందని రైతులు వాపోతున్నారు. పండిన కొద్దోగొప్పో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో అమ్ముతే కనీస మద్దతు ధర వస్తుందని ఆశించిన రైతాంగానికి నిరాశే మిగులుతుంది..

## -లారీల కొద్ది తరలిపోతున్న ధాన్యం

గిరిజనులకు అవసరాలను అవకాశంగా తీసుకొని దళారీ వ్యాపారులు తక్కువ రేటుకే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఏజన్సీ ప్రాంతం నుండి ఆంధ్రా ప్రాంతానికి లారీల కొద్ది ధాన్యం తరలిపోతుంది. ప్రభుత్వ నిబంధన ప్రకారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, రైతులను మోసం చేసే దాళారీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని, అవసరం అయితే క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలని జిల్లా స్థాయిలో మార్కెటింగ్ శాఖ వ్యవసాయ శాఖ అధికారులో నిర్వహించే సమీక్ష సమావేశంలో ఉన్నతాధికారులు ఆదేశించడం పరిపాటే కానీ క్షేత్రస్థాయిలో మాత్రం అధికారుల ఆదేశాలు ఆయా శాఖల అధికారులు పట్టించుకున్న పాపానపోలేదు. దళారీ వ్యాపారులు నడిపే తెరచాటు లావాదేవీలకు అలవాటు పడి వారిపట్ల ఉధాసీనంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపనలు వినిపిస్తున్నాయి. నిత్యం పదుల కొద్ది లారీలు ధాన్యం పక్క రాష్ట్రాలకు తరలిపోతుంటే కేవలం కొనుగోలు కేంద్రాలు అలంకార ప్రాయంగానే మొగులుతున్నాయి.

## -కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అధికారుల అలసత్వం..

ధాన్యం సీజన్ ప్రారంభం అయ్యి పదిరోజులు కావస్తున్నా నేటికి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు.. కొన్ని మండలాలలో కోత మిషన్ల సహాయంతో వరికోత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మరికొన్ని ప్రాంతాలలో ఒకటి రెండు రోజుల్లో పనులు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఉదాహరణకు చర్ల మండలంలో వరికోత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. త్వరితగతిన కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోతే రైతులు మరింత నష్టపోయే అవకాశం ఉంది.

## -దళారీ కట్టడి చెయ్యాలి

ధాన్యం దళారీల పాలు కాకుండా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు స్పటించి కట్టడి చెయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే ఏజెన్సీ రైతులు ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా ధాన్యం దళారీల పాలుకావాల్సిందే...

# రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు...

**కారేపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త ః**

పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభ్యమయ్యేలా సంబంధిత సిబ్బంది చూడాలని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్యలు సోమవారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి సమీపంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ పరిధిలో గల శ్రీ లక్ష్మీప్రియ కోటెక్స్ జిన్నింగ్ మిల్ నందు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుకోలు కేంద్రాన్ని ఇరువురి ఎమ్మెల్యేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, కోరం కనకయ్యలు మాట్లాడుతూ... కొనుగోలు కేంద్రాల వద్దకు పత్తిని తీసుకువచ్చే రైతులను గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం తక్షణమే కాటా పెట్టి పంపాల్సిందిగా కోరారు. రైతులు తొందరపడి తక్కువ ధంˆకు అమ్మ కుండా ప్రభు త్వం ఏర్పా టు చేసిన కొనుగోలు కేంద్రంలో అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు. మిల్లర్లన్ల కేటాయింపు జరగలేదనే సాకుతో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. దళారుల ప్రమేయం లేకుండా రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలకు పత్తి తీసుకువచ్చే విధంగా వ్యవసాయ శాఖ సిబ్బంది చూడాలని ఏవోను ఆదేశించారు. కాగా రైతుల తురుపున కొండబోయిన నాగేశ్వరరావు, ఎమ్మెలతో మాట్లాడుతూ... గతంలో కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల కొద్దీ పత్తి లోడుతో వాహనాలు బారులు తీరి ఉన్నాయని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితులు రాకుండా అధికారులు చూడాలని కోరారు. కారేపల్లికి చెందిన రైతు పాలిక లింగయ్య మాట్లాడుతూ... వాతావరణ ప్రతికూల పరిస్థి తులు ఉన్నందున పత్తిలో తేమ శాతం 20శాతం ఉన్న కొనుగోలు చేయాలని కోరారు. ఈ విషయాలపై మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్‌కుమార్ మాట్లాడుతూ....



ప్రభుతన్వ నిబంధనలు కనుగొనడం పత్తి కొను గోలు చేయడం జరుగు తుందన్నారు. తేమ శాతం సమస్యలు ఎదురైతే వాట్సాప్ నెంబర్ 8897281111కు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఎంపీడీవో సురేందర్, తహాశీల్దార్ సంపత్‌కుమార్, ఏవో అశోక్‌కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, గుగులోతు నాగవేణి, ఇమ్మడి తిరుపతిరావు, మాజీ ఎంపీపీ బానోతు దేవుల నాయక్, అడ్డగోడ ఐలయ్య, బానోత్ రాంమూర్తి నాయక్, పెద్దబోయిన ఉమాశంకర్, సురేందర్ మనియార్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్లు బానోత్ హీరాలాల్, మర్సకట్ల రోషయ్య, మేదరి వీరప్రతాప్, మల్లెల నాగేశ్వరరావు, ధారావత్ భద్రునాయక్, సొందు, బోడా సెట్రాం, ఎండీ యాకూబ్, వాంకుడోత్ గోపాల్ అనీష్ షఫీ, తాజుద్దీన్, మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

# డంపింగ్ యార్డ్‌లో మొక్కలు నాటిన మేయర్

**ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 4, ప్రభాతవార్త:**



నగరంలో దానవాయిగూడెం డంపింగ్‌యార్డు చుట్టుపక్కల నివాస ప్రాంతాల వారికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ఇచ్చిన మాట ప్రకారం డంపింగ్ యార్డును మోడ్రన్ డంపింగ్ యార్డుగా మార్చే కార్యక్రమం చేపట్టారు. గత 20 సంవత్సరాల నుండి పేరుకుపోయిన చెత్తను తొలగించి బయోమైనింగ్ ద్వారా 7 ఎకరాలు శుభ్రపరిచి డంపింగ్ యార్డ్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కెఎంసి చేపట్టింది. సుమారు 10వేల మొక్కలు నాటే ద్యేయంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ముఖ్యంగా నగరంలో కోతుల బెడద తగ్గించాలని ఉద్దేశ్యంతో కోతుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామని మేయర్ తెలిపారు. పోగడ, మహాగని, నేరేడు, మామిడి,జామ పండ్ల మొక్కలతో పాటు నీడనిచ్చే భారీ వృక్షాలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఒకటవ డివిజన్ కార్పొరేటర్ తేజావత్ హుస్సెన్, ఎన్విరాన్మెంట్ ఏఈ శ్రీనివాస్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర ఎక్స్‌హోమ్ మినిస్టర్ విజయాన్ని కాంక్షిస్తూ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎండి ముస్తఫా ప్రచారం

**ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 4, ప్రభాతవార్త:**



మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్స్‌హోమ్ మినిస్టర్ ఆరిఫ్ నాసింఖాన్ గెలుపు బాధ్యతల కోసం ఖమ్మంజిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి ముస్తఫాకు ప్రచార బాద్యతలు అప్పగించారు. గత వారం రోజులుగా మహారాష్ట్రలోనే ఉండి ఎక్స్‌హోం మినిస్టర్ ఆరిఫ్ నాసిమ్‌ఖాన్ గెలుపుకోసం రాత్రింబవళ్లు కార్యకర్తలతో తిరుగుతూ ప్రచారం ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఎండి ముస్తఫా మాట్లాడుతూ మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా మారనుందన్నారు. మెజార్టీ కోసమే ప్రచారమని గెలుపు ఎప్పుడో ఖాయమన్నారు.




# అందరికి అందుబాటులో కార్గో సేవలు

**ఆర్టీసీ కార్గో పాయింట్**

**ప్రారంభించిన డిఎం శ్యాం సుందర్**

*పినపాక, నవంబర్ 04, (ప్రభాతవార్త)*

మండల ప్రజలకు అందుబాటులో ఆర్టీసి అధికారులు కార్గో సేవలు అందించే క్రమంలో ఇ.బయ్యారం క్రాస్ రోడ్డులో ఆర్టీసీ కార్గో పాయింట్‌ను మణుగూరు డిపో మేనేజర్ శ్యాం సుందర్ సోమవారం ప్రారంభించారు. పలు ప్రాంతాల నుంచి ఆర్టీసి కార్గో సర్వీస్‌లను ప్రతి గ్రామానికి విస్తరించి డోర్ డెలివరీ చేసే ఉద్దేశంతో ప్రజలకు కార్గో సేవలు తీసుకొచ్చామన్నారు. మండల ప్రజలు సదావకశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. అదేవిధంగా కార్తీక మాసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. మణుగూరు సురక్ష బస్టాండ్ నుంచి



ప్రతి ఆదివారం నవంబర్ 3, 10, 17, 24 తేదీల్లో రాత్రి 8 గంటలకు, 9గంటలకు బస్సులు బయలు దేరుతాయన్నారు. పంచారామాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట పుణ్య క్షేత్రాలను సోమవారం దర్శించుకుని భక్తులు తిరిగి మణుగూరు చేరుకుంటారని అన్నారు. భక్తుల సౌకర్యార్థం సూపర్ లగ్జరీ బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, ఛార్జీలు పెద్దలకు రూ. 1860, పిల్లలకు రూ.960 వెళ్లుటకు, వచ్చుటకు ప్రయాణ టిక్కెట్ ధర నిర్ణయించడం జరిగిందన్నారు. అన్నవరం వెళ్లే భక్తులకు కోసం డీలక్స్ బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందుకు పిల్లలకు రూ. 800, పిల్లలకు రూ. 430 టిక్కెట్ ధర నిర్ణయించినట్లు తెలిపారు. తక్కువ రవాణా ఛార్జీతో ఆర్టీసి కల్పించిన అవకాశాన్ని భక్తులు, ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9959225963 ఫోను నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డ్రైవింగ్ ఇన్స్‌పెక్టర్ పి.వి.రెడ్డి, కార్గో టీం లీడర్ హరి వర్మ, ఏజెంట్ జివిఎస్‌మూర్తి పాల్గొన్నారు.

## బోయిళ్ల ప్రవీణ్ కుటుంబానికి భరోసా



*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్04 :*

ఇటీవల సీతారాంపురం రోడ్డు ప్రమాదం మృతిచెందిన బోయిళ్ల ప్రవీణ్ కుటుంబానికి స్థానిక యువత మీమున్నామని భరోసానిచ్చారు. అంబేద్కర్ యువజన సంఘం కొండాయిగూడెం ఆధ్వర్యంలో కొడుకును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న బోయిళ్ల గంగరాజు-ప్రభావతి దంపతుల కుటుంబానికి సోమవారం రూ.31వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరాలు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్04 :*




మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో సోమవారం కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మణుగూరు, గుండాల, కరకగూడెం, పినపాక, అశ్వాపురం మండలాల నుంచి సుమారు 103 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 50మందికి కంటి ఆపరేషన్లు అవసరమని నిర్ధారించినట్లు వైద్యులు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, ఆర్ఎంవోస్ డాక్టర్ నరేష్, డాక్టర్ గౌరీప్రసాద్, ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ జి.సంజీవరావు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

- సిద్దార్థ ఒకేషనల్ కళాశాలలో..

హార్ట్‌ఫుల్‌నెస్ మణుగూరు వారి ఆధ్వర్యంలో నేత్రాలయ కంటి వైద్యశాల డాక్టర్ రమేష్ సహకారంతో పట్టణంలోని సిద్దార్థ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం వైద్యులు కంటి సమస్యలు ఉన్న విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వల్లభనేని అజయ్‌కుమార్, హార్ట్‌ఫుల్‌నెస్ బాలకృష్ణ, డాక్టర్ రమేష్, రాజశేఖర్, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రావెల్ తవ్వకాలను అనుమతులు నిరాకరించాలి

**- ఆదివాసీ హక్కుల పోరాటసమితి**

**జిల్లా అధ్యక్షులు వర్స శ్రీనివాస్**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్04 :*



మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలోని కొర్రాజుల గుట్టపై శ్రీసమ్మక్క-సారలమ్మ ఆలయం వద్ద గత కొంత కాలంగా అక్రమంగా గ్రావెల్ త్వకాలు జరుపుతున్నారని, గ్రావెల్ తవ్వకాలకు అనుమతులు ఇవ్వకుండా నిరాకరించాలని ఆదివాసీ హక్కుల పోరాటసమితి జిల్లా అధ్యక్షులు(తుడుందెబ్బ) వర్స శ్రీనివాస్ కోరారు. సోమవారం అక్రమ గ్రావెల్ తవ్వకాలకు అనుమతులు నిరాకరించాలని కోరుతూ మణుగూరు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసినట్లు ఆయన విలేకరులకు తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

**పిఎసిఎస్ అధ్యక్షులు రవివర్మ**

*పినపాక, నవంబర్ 04, (ప్రభాతవార్త)*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసే క్రమంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని గోపాలరావుపేట, జానంపేట పంచాయతీలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ అధ్యక్షులు రవిశేఖర్ వర్మ సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ధాన్యం పండించిన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాల వద్ద అమ్ముకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డివిజన్ వ్యవసాయాధికారి తాతారావు,, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ సిఈఓ సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.

## వారాంతపు సంత స్థలాన్ని మార్చండి

**ప్రమాదాల బారి నుంచి ప్రజలను రక్షించండి**

*పినపాక, నవంబర్ 04, (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని జానంపేట గ్రామంలో ప్రతి బుధవారం సాయంత్రం జరిగే వారపు సంతను ప్రస్తుత ప్రదేశం నుంచి తరలించాలని టిడిపి నియోజకవర్గ నాయకులు ధర్మరాజుల శంకర్ సోమవారం అధికారులను కోరుతూ వినతి పత్రం అందజేశారు. జానంపేట పంచాయతీ కార్యాలయంలో గ్రామకమిటీ అధ్యక్షులు పొత్తూరు శ్రీనివాసరావుతో కలిసి పంచాయతీ కార్యదర్శి రహీంకకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి బుధవారం జరిగే సంత ప్రధాన రహదారిపై ఉండడం వలన కొనుగోలుదారులతో, అమ్మకందారులతో కాకుండా వాహనాలు నిలవడం వల్ల మరింత రద్దీ పెరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ప్రమాదాలు జరిగితే ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందన్నారు. అధికారులు స్పందించి ప్రస్తుతం సంత నిర్వహించే ప్రదేశాన్ని మార్చి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్ పొనుగోటి ధన కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పంచాయతీ బిల్లులు వెంటనే చెల్లించాలి

*పినపాక, నవంబర్ 04, (ప్రభాతవార్త)*

గత పంచాయతీ పాలకవర్గం పంచాయతీల అభివృద్ధి కోసం వెచ్చించిన పెండింగ్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని నిరసన తెలిపేందుకు వెళ్లుతున్న తమను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు మొగిలిపల్లి నర్సింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న తమ బిల్లులు ప్రభుత్వం చెల్లించకపోగా అరెస్ట్‌లతో భయ పెట్టాలని చూడడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాజీ సర్పంచుల పంచాయతీల అభివృద్ధికి వెచ్చించిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు. లేని పక్షంలో తమ నిరసనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## సమగ్ర ఇంటింటి సర్వేపై అవగాహన

**ఎంపిడిఓ రామకృష్ణ**

*పినపాక, నవంబర్ 04, (ప్రభాతవార్త)*



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహించడానికి ఎన్యమ రేటర్లు ఖచ్చితమైన శిక్షణ పొంది ఉండాలని ఎంపిడిఓ రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో రైతు వేదిక సమావేశ మందిరంలో సోమవారం సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహణలో ట్రైనర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవర్ పాయింట్ ప్రజంటేషన్‌తో సర్వే నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ మాట్లాడుతూ ఈనెల 6 నుంచి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టబోతున్న సందర్భంగా సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు శిక్షణ పొంది నిష్ణాతులు కావాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుటుంబాల సమగ్ర సమాచారం సేకరణ చేపట్టాలని ఆయన సూచించారు. సమగ్ర సర్వే వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు చిట్టచివరి అర్హులైన పేదలకు చేరేందుకు దోహద పడతాయని తెలిపారు. ప్రతి కుటుంబం యొక్క సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అంశాలను కులాల వారీగా సర్వేలో నమోదు చేయాలని తెలిపారు. నిర్వహణకు పదిమంది ఎన్యుమరేటర్లును పర్యవేక్షణ చేసేందుకు ఒక సూపర్ వైజర్‌ను నియమించడం జరిగిందన్నారు. గ్రామంలో 150 కుటుంబాలకఉ ఒక న్యుమరేటర్‌ను నియమించనున్నట్లు తెలిపారు. ఇంటినెంబర్ ఆధారంగా సర్వే ఉంటుందని ఎన్యుమరేటర్లు తప్పక ప్రతి ఇంటికి వెళ్లి సమాచారానిన నింపాల్సి ఉంటుందన్నారు. ఆధార్ కార్డు ప్రకారం కచ్చితంగా వివరాలు నమోదు చేయాలన్నారు. సర్వే ప్రక్రియలో భాగంగా సూర్ వైజర్లు పది శాతం కచ్చితంగా తనిఖీ చేయాలని తెలిపారు. సర్వే పూర్తి అయిన తర్వాత వివరాలు నింపిన స్టిక్కర్ గోడపై తప్పనిసరిగా అంటించాలన్నారు. సర్వేనిర్వహణలో ఎన్యుమరేటర్లు మార్గదర్శకాలను అనుసరించి సర్వే నిర్వహించాలన్నారు. సర్వే ఉద్దేశం ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సర్వే అనంతరం వివరాలను డేటా ఎంట్రీ చేసేందుకు ఆపరేటర్లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వెంకటేశ్వర్‌రావు, ఏపిఓ వీరభద్రస్వామి, ట్రైనర్లు, ఉపాధ్యాయులు, సెక్రటరీలు పాల్గొన్నారు.

## చేప పిల్లల పంపిణీ

*చింతకాని ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు పంపిణీ చేస్తున్న ఉచిత చేప పిల్లలను సోమవారం మండల పరిధిలో నేరడ గ్రామంలో గల చెరువులో గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు గ్రామస్తులతో కలిసి చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖకు అండగా ఉంటూ నాణ్యమైన చేపపిల్లలను అందించడం సంతోషకరమైన విషయం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిపాటి వీరభద్ర పులిపాటి బాబు మట్టా రవి మట్టా మల్లయ్య పులిపాటి శేషగిరి పులిపాటి శ్రీను షేక్ దస్తగిరి మట్టా నరసింహారావు బండి నాగేష్ అన్నపురెడ్డి గురవయ్య మట్టా ఉపేందర్ మత్స్యశాఖ సిబ్బంది భాను ప్రసాద్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్రకుటుంబ సర్వేపై శిక్షణ



ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):
ఈ నెల 6 నుంచి నిర్వహించనున్న సమగ్ర కుటుంబ సర్వేపై ఇల్లెందు తహసిల్దార్ రవికుమార్ శిక్షణ తరగతులను నిర్వహించారు. సోమవారం స్థానిక సింగరేణి వైసీవోఏ క్లబ్ ఉపాధ్యాయులు, పంచాయితీ సెక్రటరీలకు శిక్షణను ఇస్తూ పలు సలహాలు, సూచనలను అందించారు. ఈ సందర్భంగా సమగ్ర కుటుంబ సర్వేకు సంబందించిన ప్రతులలో పొందుపరిచిన ప్రతి అంశంపై ఎలా పూర్తి చేయాలో వివరించారు. ప్రతి ఇంటికి సంబందించిన ప్రతిలో ఉన్న అంశాలను పూర్తి చేయాలని అన్నారు. ఈ సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్దేశించిన సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాలని అన్నారు. ఈ సర్వే నిర్వహించేందుకు మున్సిపాలిటీ నుంచి 81, రూరల్ నుంచి 139మంది ఎన్యూమరేటర్లను, 22 మంది సూపర్ వైజర్లను కేటాయించి వారికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కావున ప్రజలు సైతం సమగ్రకుటుంబ సర్వేకోసం వచ్చిన వారికి సహకరించాలని బుధవారం నుంచి ఈ సర్వే ప్రారంభం అవుతుందని స్పష్టం చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో ఎంపీడీవో ధన్‌సింగ్, కమిషనర్ శ్రీకాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కాలువపై డ్రాప్‌ను తక్షణమే నిర్మించాలి



బోనకల్, నవంబర్ 04, ప్రభాతవార్త
మండలంలోని ముష్టికుంట్ల సమీపంలో బిబిసి కాలువపై డ్రాప్‌ను తక్షణమే నిర్మించాలని ముష్టికుంట్ల రైతులు ఎన్ఎస్‌పి అధికారులను డిమాండ్ చేశారు. ఎన్ఎస్‌పి కార్యాలయం ముందు కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే కాలువపై డ్రాప్‌ను నిర్మించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## పంటనష్ట సాయం అందిన రైతుల వివరాలు వెల్లడించాలి




బోనకల్, నవంబర్ 04, ప్రభాతవార్త
పంట నష్టసాయం పరిహాసమైందని, సాయం పొందిన రైతుల వివరాలు వెల్లడించాలని తెలంగాణ రాష్ట్ర సంఘం (ఎకెఎస్) మండలాధ్యక్షులు ఏలూరి పూర్ణచందర్‌రావు ప్రజావాణిలో అధికారులను సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షానికి దెబ్బ తిన్న పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించిందన్నారు. ఏఓ, ఏఈఓలు సమగ్ర పంట నష్ట సర్వేలో వ్యవసాయ భూమి లేని వారిని, పంట సాగు చేయని వారిని, 10 కుంటల భూమిని ఎకరం భూమిగా చూపి ఎంపిక చేసి పంట నష్టసాయం అందించిందన్నారు. వ్యవసాయ కార్యాలయం వద్ద పలుమార్లు ధర్నా చేశామని, కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపామని అన్నారు అయినప్పటికీ నష్టపరిహారం పొందిన రైతుల వివరాలు వెల్లడించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజావాణి అధికారులు స్పందించి వ్యవసాయ అధికారులు నుంచి పంట నష్ట సాయం పొందిన వివరాలను వెల్లడించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, రైతుల సంఘం మండల నాయకులు కొంగల కృష్ణయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి ఆలయంలో శివలింగానికి అభిషేకాలు



టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 04:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో కార్తీకమాసంలో మొదటి సోమవారం సందర్భంగా శివలింగానికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలను టేకులపల్లి మండల కేంద్రంలోని కోదండరామాలయ అయ్యప్ప దీక్ష దారులు చేశారు. ఈ సందర్భంగా వారు టేకులపల్లి మండల కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయంలో వీరబ్రహ్మేంద్రస్వామికి, శివలింగానికి ప్రత్యేక పూజలను ఆలయ పూజారి మంతోజు పవన్‌కుమారాచార్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షదారులు బోడ మంగీలాల్ నాయక్, జాటోత్ శ్రీనివాస్, మాలోత్ రామకృష్ణ, భూక్య సుధాకర్,గుగులోత్ శ్రీను, జంపన్న, లకావత్ లాలు, గణేష్ స్వాములు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయ సాధనకై పోరాడుదాం...



టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 04:
సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నవంబర్1 నుంచి 9 వరకు అమరవీరుల స్మారక సభలను జరుపుకోవాలని, రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం టేకులపల్లి మండల కేంద్రంలోని కాచనపల్లి అమరవీరుల స్థూపం వద్ద జెండాను ఆవిష్కరించినట్లు టేకులపల్లి మాస్‌లైన్ నాయకులు ధర్మపురి వీరబ్రహ్మాచారి, భూక్య పంతులు, జర్పులు సుందర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....భూస్వాములు, పెట్టుబడిదారుల వ్యవస్థ పోవాలని అన్నారు. ప్రతి గ్రామంలో విద్య వైద్యం సదుపాయాలు రావాలని, పేదలని ఆర్థిక ఇబ్బందుల పోవాలని అన్నారు. రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర లభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల కార్షకుల చట్టాలను తుంగలో తొక్కుతున్నారని అన్నారు. యువతి,యువకులకు అశ్లీల సినిమాలకు అనుమతులు ఇచ్చి, మద్యం లైసెన్స్‌లను ఇచ్చి యువతను తప్పుదారి పట్టిస్తున్నారని వాపోయారు. ప్రతి ఒక్కరు అమరవీరుల ఆశయసాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల మాస్‌లైన్ నాయకులు బానోత్ లింగ, పాలిత్యా సీతారాములు, ఏనుడి నాగయ్య, సుడిగాలి వెంకన్న, జగ్యా, కాశీరాం, రమేష్, శ్రీను, పాల్గొన్నారు.

## గుండాల మండల తుడుందెబ్బ నూతన కమిటీ ఎన్నిక

గుండాల, ప్రభాతవార్త:
గుండాల మండల కేంద్రంలో జరిగిన తుడుం దెబ్బ జిల్లా మహాసభలో గుండాల మండల తుడుందెబ్బ కమిటీని ఎన్నుకున్నట్లు తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు తుడుం దెబ్బ ఆశయాల మేరకు ముందుకు సాగాలని అన్నారు. సంఘం సమస్యలను ఎప్పటికప్పుడు ఆందోళన ద్వారా పరిష్కరించాలని ఆదివాసీ ప్రజలకు బాసటా నిలవాలని అన్నారు. కమిటీ సభ్యులు తీసుకోవాల్సిన బాధ్యతలు, తీసుకోవాల్సిన నిర్ణయాలపై సలహాలు సూచనలను ఇచ్చారు. నూతన కమిటీలో మండల అధ్యక్షుడిగా గోవింద నర్సింహరావు, ప్రధాన కార్యదర్శి మోకాళ్ల మహేందర్, ఉపాధ్యక్షుడు చింత వెంకటేశ్వర్లు, కుంజ సత్యం, కోశాధికారి జవాజి జోషికిరణ్, ఈసం సారయ్య, ఈసం రాంబాబు, ఊకే రవి ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## 8న అమరవీరుల వర్ధంతి సభను జయప్రదం చేయండి



గుండాల, ప్రభాతవార్త:
ఈ నెల 8 కాచనపల్లిలో జరిగే అమరవీరుల వర్ధంతి సభలను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు కొమరం సీతారాములు, గుండాల మండల కార్యదర్శి నరేష్ కోరారు. పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్శిక రవి పిలుపునిచ్చారు. 1991 మే 29న గుండాల మండలం కాచనపల్లి గ్రామంలో ఎన్‌కౌంటర్‌పేరుతో హత్యగావించబడిన కోటన్న, నంబూరి సతీరామరావు, నోముల పర్శురాములు స్మరించుకునేందుకు ఈ నెల 8వ తేదీన ఎన్డీ గుండాల, మండల కమిటీ ఆధ్వర్యంలో కాచనపల్లి గ్రామంలో వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు. సోమవారం కొడవంచ యాపలగడ్డ గ్రామంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో వీరు మాట్లాడుతూ అనేక మంది విప్లవ కారులు ప్రజా సమస్యలపై ప్రాణాలను అర్పించారని తెలిపారు. వారి ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ పోరాడాలన్నారు. నవంబర్ 1వ తేదీ నుంచి 9వరకు జరిగే అమరవీరు వర్ధంతి సభల సందర్భంగా మండలంలో గ్రామగ్రామాన అమరులను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించాలని కోరారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తి విఫలమైందని అన్నారు. రానున్న కాలంలో ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు వజ్జ ఎర్రయ్య, ఈసం కృష్ణ, ఈసం మల్లయ్య, పటేల్, యానయ్య, వజ్జ మంగయ్య, ఈసం కృష్ణ, ఆరెం రామారావు, సమ్మయ్య, ఆనంద్, చీమల సుందర్‌రావు, వసంతరావు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

గుండాల, ప్రభాతవార్త:
అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేద్దామని ఎన్డీ మాస్‌లైన్ నేత ఈసం శంకర్ అన్నారు. సోమవారం గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో గుండాల సెంటర్‌లో అమరవీరుల వారోత్సవాలు నిర్వహించారు. ఈ క్రమంలో నిర్వహించిన ర్యాలీలో మాస్‌లైన్ కార్యాలయం నుంచి



కొత్తగుంపు, గుండాలమెయిన్‌రోడ్ మీదుగా అమరుడు బాటన్న స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం మాస్‌లైన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన స్థూపం వద్ద కొమరం శాంతయ్య అధ్యక్షతన మాచర్ల సత్యం అమరవీరుల జెండాను ఆవిష్కరించారు. సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్, మాచర్ల సత్యం మాట్లాడారు. భారత విప్లవ ఉద్యమంలో 1969 నుంచి నేటి వరకు రామనర్సయ్య, జీసీయస్ ప్రసాద్, నీలం రామచంద్రయ్య, లడాయి గడ్డ వద్ద ఎల్లయ్య, రంగవల్లి, వీరన్న, రోళ్లగడ్డవద్ద లింగన్న, ముస్లీం అమరవీరులు బూటకపు ఎన్‌కౌంటర్‌లకు బలయ్యారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేలకొరిగిన ఎంతో మంది అమరులను స్మరించుకునేందుకు ఈ నెల 8వ తేదీన నివాళులర్పించేదుకు అందరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగన్, సనప కుమార్, తెల్లం రాజు, ఈసం సింగన్న, దుగ్గి రాంబాబు, ఈసం కృష్ణ; పూనెం లక్ష్మయ్య, మోకాళ్ల ఆజాద్; పూనెం మంగయ్య, రామన్న, ధనసరి సమ్మయ్య, సుదర్శన్, మోకాళ్ల పాపయ్య, ఊకే శ్రావణ్, పూనెం సాంబశివరావు, గణేశ్, ధరావత్ ఆల్య, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేటర్‌లకు శిక్షణ



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 4 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల6వ తేదీ నుండి చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేకు సంబంధించి విధులు చేపడుతున్న 116 మంది ఎన్యుమరేటర్‌లకు, సూపర్‌వైజర్‌లకు సోమవారం శిక్షణా కార్యక్రమం జరిగింది. స్థానిక రైతువేదికలో జరిగన కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్ సమగ్ర సర్వే చేపట్టాల్సిన విది విధానాలపై అవగాహన కల్పించారు. ఇదే క్రమంలో ఎన్యుమరేటర్‌ల సందేహాలను నివృత్తి చేశారు. ఎన్యుమరేటర్‌లు సహనంతో ఓపికగా ప్రతీ ఇంటికి తిరిగి వివరాలు సేకరించాలని సూచించారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన బిపి.నాయక్



*బోనకల్, నవంబర్ 04, ప్రభాతవార్త*
మండల కేంద్రంలోని చిరునోముల గ్రామవాసి నిమ్మతోట వసంతరావు ఆదివారం ఉదయం తీవ్ర అనారోగ్యంతో మరణించారన్న వార్త తెలుసుకుని కాంగ్రెస్ యువ నాయకులు బిపి.నాయక్ అతని పార్ధీవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. వసంతరావు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. మనోధైర్యంతో ఉండాలని, ఆడపిల్ల చదువును కొనసాగించాలని, వారి కుటుంబానికి పార్టీ ఎల్లపుడూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అనంతరం ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఆటో డ్రైవర్ వేమ గురుమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గురుమూర్తికి ఇదనదరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. అందరూ చిన్నపిల్లలే అవడం, కుటుంబ పెద్దను కోల్పోవడంతో అధైర్య పడవద్దని, పిల్లల చదువుకు కొనసాగించాలని, వారి చదువులకు సాయ పడుతూ  కృషి చేస్తామని తెలిపారు. తనవంతుగా రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మూలకాలపు రవి, రాజేష్, సాయి, గోపి, రఘు తదితరులు పాల్గొన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తన కాలును కోల్పోయిన చింతలపండు కుటుంబాన్ని బిపి నాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాలి దుర్గారావులు పరామర్శించారు. పాక్షికంగా అంగవైకల్యం చెందినప్పటికీ మనోధైర్యం కోల్పోకుండా త్వరగా కోలుకోవాలని, నిర్భయంగా జీవితాన్ని కొనసాగించాలని కోరుతూ రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన పార్టీ సీనియర్ నాయకులు గాలి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, చింతల శ్రీను, మరీదు శ్రీకాంత్, సుమన్, గుగులోత్ గోపి, ఉపేందర్, బానోతు గోపి, తరుణ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి "కూరం"వారి వితరణ



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
పాతనారాయణరావుపేట గ్రామానికి చెందిన కూరం ప్రసాద్‌కు చెందిన పూరిళ్ళు అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమై ఆ కుటుంబం సర్వం కోల్పోయింది. దీంతో స్పందించిన కూరం ఇంటి పేరు గల కుటుంబాలు స్పందించి బాధిత కుటుంబానికి రూ.30వేల ఆర్థిక సహాయాన్ని సోమ వారం అందజేశారు.  కూరం బొర్రయ్య సమక్షంలో బాధిత కుటుంబానికి అండగా ఉంటేందుకు ఈ ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు, బియ్యాన్ని పంపిణీ చేశారు. సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి ప్రభుత్వం అందించే సహాయాన్ని త్వరిత గతిన అందించాలని ఈ సందర్భంగా కూరం బొర్రయ్య అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## టిపిటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక



*దమ్మపేట, నవంబర్ 4 ప్రభాతవార్త:*
తెలంగాణ ప్రోగ్రసివ్ టీచర్ ్స ఫెడరేషన్ దమ్మపేట మండల నూతన కమిటీ ఎన్నిక సోమవారం జరిగింది. దమ్మపేటలో జరిగిన టిపిటిఎఫ్ కౌన్సిల్ సమావేశంకు జిల్లా అధ్యక్షులు రామాచారి తదితరులు హాజరు కాగా ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మండల నూతన అధ్యక్షులుగా బి హనుమంతు, కార్యదర్శిగా ఎస్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా బి ఓగారావు, బి రామణ, ఎస్ పెంటయ్య, పి మల్లేష్, కార్యదర్శులుగా శ్రీరామమూర్తి, బాలకృష్ణ, చిట్టిబాబు, రమేష్, రామ్‌జి ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

## ముత్యాలమ్మ ఆలయానికి భగవద్గీత శ్లోకముల టైమర్ వితరణ



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 4 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని వినాయకపురం ముత్యాలమ్మ తలి  దేవాలయానికి విశ్వహిందు పరిషత్ ప్రఖండ అధ్యక్షులు కలకోటి వెంకటేశ్వరావు ఆర్థిక సహాయంతో భగవద్గీత శ్లోకముల టైమర్‌ను అందజేశారు. సోమవారం అశ్వారావుపేట విశ్వహిందు పరిషత్ ప్రఖండ ఆధ్వర్యంలో దేవాలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొఠారు చలపతిరావు, శీమకుర్తి సుబ్బారావు, జంగాల రాము, నల్లపు జగన్, రామ తులసి, మణికంఠ, అర్చకులు ప్రసాద్, కుమార్, ఆలయ గుమస్తా తదితరు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 4 ప్రభాతవార్త:*
స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నేడు అనగా మంగళవారం అశ్వారావుపేట మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. అశ్వారావుపేటలో రూ.24.50లక్షలతో చేపట్టనున ్న మార్చురీ భవన శంకుస్థాపన, వినాయకపురంలో రూ.18.30లక్షలతో కల్వర్టు శంకుస్థాపన, రూ.17లక్షలతో పంచాయతీ ప్రహరీ గోడ శంకుస్థాపన, పాకలగూడెంలో రూ.7లక్షలతో అంగన్‌వాడీ కేంద్రం, గుంటిమడుగులో రూ.15లక్షలతో అంగన్‌వాడీ కేంద్రం శంకుస్థాపనతో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారని నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## సిద్ధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు



*అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 4 ప్రభాతవార్త:*
విశాల సహకార పరపతి సంఘం అశ్వారావుపేట ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని సొసైటీ అధ ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ సొసైటీ పరిధలోని ఖరీఫ్ 2024-25కు గాను కనీస మద్దతు ధర చెల్లిస్తూ అశ్వారావుపేట, ఊట్లపల్లి, జమ్మిగూడెం, మద్దికొండ, అచ్యుతాపురంలో కొనుగోలు కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## రేవంత్‌కు కృతజ్ఞలు తెలిపిన యాదవ సంఘం

*దమ్మపేట,ఏజెన్సీ,నవంబర్,4,ప్రభాతవార్త ;*
ఎంతో పవిత్రంగా యాదవులు జరుపుకునే సదర్ పండుగకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధికార హోదా కల్పించినందుకు ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డికి దమ్మపేట మండల యాదవ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాక్షాత్తు భగవద్గీత భోదించిన శ్రీకృష్ణుడు యాదవ కులంలో జన్మించడం ఎంతో గర్వకారణం అన్నారు. మంచికి మారు పేరు, నిజాయితికి నిలువెత్తు రూపం యాదవులని అటువంటి యాదవులు జరుపుకునే సదర్ పండుగకు ఆధికార హోదా కల్పించిన ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డికి అశ్వరవుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట యాదవ సంఘం అధ్యక్షులు జోనుబోయిన శ్రీనివాసరావు, కార్యదర్శి నాగ శ్రీనివాసరావు, మండల యాదవ సంఘ నాయకులు ఎర్రగోర్ల రాధాకృష్ణ, ముళ్ళపూడి వెంకటేశ్వరావు, గుర్రం మల్లయ్య, తాళ్ళ శంకర్, చక్రాల మల్లేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ దరఖాస్తులు అందించిన ఎమ్మెల్యే జారె

*దమ్మపేట,ఏజెన్సీ,నవంబర్,4,ప్రభాతవార్త ;*
హైదరాబాద్ సెక్రటేరియట్ సంబందిత విభాగంలో అశ్వరావుపేట నియోజక వర్గానికి సంబందించి పలువురు వివిధ ప్రయివేట్ అసుపత్రులలో చికిత్స పొందిన వారి బిల్లులను సిఎంఆర్‌ఎఫ్ శాఖ ఆధికారులకు ఎమ్మెల్యే జారె ఆదినారయణ సోమవారం అందించారు.



## మంత్రి కోమటిరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే జారె

*దమ్మపేట,ఏజెన్సీ,నవంబర్,4,ప్రభాతవార్త*
రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డిని హైదరబాద్ జూబ్లీహిల్స్ మినిస్టర్స్ క్వాటర్స్‌లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా అశ్వరావుపేట నియోజక వర్గంలో అభివృద్ధి, సంక్షేమం, గతంలో ప్రతిపాధించిన పనుల పురోగతిని మంత్రికి వివరించారు. నియోజక వర్గంలోని అభివృద్ధి పనులకు నిధులు త్వరగా మంజురు చేయలని మంత్రిని కోరారు.



## పరిశుభ్రతతోనే ప్రగతి



*దమ్మపేట,ఏజెన్సీ,నవంబర్,4,ప్రభాతవార్త ;*
స్థానిక వ్యవపాయ కళాశాల, అశ్వరావుపేట వారి అధ్వర్యంలో మల్లారం గ్రామంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పధకం ప్రత్యేక శిబిరం మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ నిర్వహించారు.  మల్లారం, దమ్మపేట గ్రామాలలో విద్యార్ధులు స్వచ్ఛత పై ర్యాలీతో పాటు మానవహారం నిర్వహించారు. అనంతరం మల్లారం రైతు వేదిక, పాఠశాల పరిసరాలను విద్యార్ధులు శుభ్రపరిచారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల శాస్త్ర వేత్తలు డాక్టర్ ఎం.రాంప్రసాద్, డాక్టర్ రెడ్డి ప్రియ పరిసరాల పరిశుభ్రతా స్వచ్ఛతకు ప్రతి ఒక్కరు కృషిచేయలని తెలిపారు. తదనంతరం మొక్కజోన్నలో విత్తనోత్పత్తిలో రైతులు తీసుకోవలసిన మెలుకువలను, అధిక విత్తన దిగుబడికి చేపట్టల్సిన చర్యలను ప్రయోగత్మకంగా డాక్టర్ మధు సుధన్ రెడ్డి రైతులకు వివరించారు. డాక్టర్ పి.ఝాన్సీ వరి విత్తన ఉత్పత్తి చేపట్టే రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను, విత్తనోత్పత్తి చేపట్టటం వల్ల రైతులకు కలిగే లాభాల గురించి వివరించారు.

## పురాతన శివాలయాల్లో కార్తీకమాస పూజలు



కారేపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త :

కారేపల్లి మండల కేంద్రంలోని పురాతన శివాలయంలో కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నాగసాయి శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తుల రాకతో ఆలయం కళకళలాడింది. అనంతరం ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మొదటి సోమవారం కావడంతో భక్తులు అధికంగా తరలివచ్చారు. భక్తులకు అర్చకులు నాగసాయి శర్మ తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. దీంతో పాటు మండల కేంద్రంలోని పలు పురాతన శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

కారేపల్లి,నవంబర్ 4, ప్రభాతవార్త :



సింగరేణిశి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను మండల తహాశీల్దార్ ఎం సంపత్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా వైరా ఎమ్మెల్యే హాజరై చెక్కులను పంపిణీ చేశారు. మండల పరిధిలోని బాజుమల్లాయిగూడెం, మాదారం, మాణిక్యారం, పేరుపల్లి, రేలకాయలపల్లి తదితర గ్రామాలకు చెందిన ఏడుగురు లబ్దిదారులకు రూ. 7,00,812లు విలువ గల చెక్కులను ఎమ్మెలేనయ రాందాస్ నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి సామాన్యుడికి న్యాయం చేకూర్చేలా పథకాలను తీసుకువచ్చిందని, త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులకు అందించి నిరుపేదలకు చేదోడు వాదోడుగా నిలుస్తుందన్నారు. కొత్త రేషన్ కార్డులను సైతం అందజేసే ప్రయత్నంలో ప్రభుత్వం నిమగ్నమై ఉందని ఒక్కొక్క పథకాన్ని ఒక ప్రణాళిక రూపంలో ప్రభుత్వం చేపట్టిందన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో తమ వివరాలను తెలిపి అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్, ఎంపీవో రవీంద్రప్రసాద్, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, పగడాల మంజుల, అడ్డగోడ ఐలయ్య, హీరాలాల్, తలారి చంద్రప్రకాష్, మేదంరి టోనీ, నాగవేణి, తాజుద్దీన్, షపీ తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మతల్లి ప్రథమ వార్షికోత్సవం

కారేపల్లి,నవంబర్ 4, ప్రభాతవార్త :



కారేపల్లి మండలం కొత్త కమలాపురంలో శ్రీ ఎర్ర మారెమ్మతల్లి దేవాలయం స్థాపించి సంవత్సరం అయిన సందర్భంగా సోమవారం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ నెల 2వ తేదీన కార్తీక శుద్ద పాడ్యమి శనివారం డిసెంబర్ 12 మార్గశిర శుద్ద పాడ్యమి సోమవారం వరకు నిత్య అభిషేకాలు జరుగుతాయని దేవాలయ భక్త బృందం తెలిపారు. సోమవారం ఉదయం ప్రాతఃకాల అభిషేకం, అర్చన అనంతరం లక్ష్మీగణపతి నవగ్రహ సహిత రుద్ర చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నీ అర్చకులు పెమ్మరాజు అచ్చుత రామారావు శర్మ, నాగసాయి శర్మ బ్రహ్మత్వంలో నిర్వహించారు. వడ్డే అనంతయ్య ధర్మకర్త ఆధ్వర్యంలో సోమవారం వడ్డే అనంతయ్య, లక్ష్మీ, ముప్పారపు వెంకటేశ్వర్లు, పద్మావతి, వడ్డే రాంబాబు, పుష్ప, దేవాలయ స్థలదాత తాత సైదయ్య, స్వాతి దంపతులు పీటలపై కూర్చుని హోమం నిర్వహించారు. నిఖిల్ శర్మ, నాగసాయి శర్మ పీటలపై కూర్చున్న దంపతులచే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం భక్తులందరికీ తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేశారు. కన్నుల పండువగా జరిగిన హోమంలో గ్రామస్తులందరూ పాల్గొని తల్లికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

## ఇటు సీసీఐ ప్రారంభం... అటు ప్రైవేట్ వ్యక్తులు కొనుగోలు

కారేపల్లి,నవంబర్ 4, ప్రభాతవార్త :




మండల కేంద్రమైన కారేపల్లి గ్రామ సమీపంలో గల శ్రీ లక్ష్మీప్రియ కోటెక్స్ జిన్నింగ్ మిలున్ల యందు సోమవారం ఇద్దరఉ ఎమ్మెల్యేలు సీసీఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అయితే కొందరు రైతులు వాహనాల ద్వారా పత్తిని విక్రయించేందుకు తీసుకొచ్చారు. అయితే నిబంధనలకు అనుగుణంగా ఒక రైతుకు సంబంధించి సీసీఐ అధికారులు కొనుగోలు చేశారు. కాగా మిగతా రైతులకు సంబందించి పత్తిలో తేమశాతం అధికంగా ఉందని తెలిపి కొనేందుకు నిరాకరించారు. ఈ క్రమంలో రైతులు సంబంధిత అధికారులను నిలదీశారు. కాగా ప్రైవేట్ బయలుకు సంబంధించి కొందరు దళారులు మిల్లు ఎదురుగా నిలిచిన వాహనాలను ప్రభుత్వ మద్దతు ధరకు తక్కువగా కొనుగోలు చేయడం ఆరంభించారు. ఇదేమిటని సంబంధిత వ్యక్తిని ప్రశ్నించగా మిల్లుకు సంబంధించి యజమాని పర్యవేక్షణలో కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఉదయం నుండి ఎంతో ఆశగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతులు వస్తే నిబంధనలకు అనుగుణంగా పత్తి తేమ శాతం లేదని నిరాకరించడంతో నిరాళ నిష్పృహలతో ఆ దళారులకే పత్తి విక్రయించారు. రైతులకు మేలు చేస్తామని తెలుపుతున్న ప్రభుత్వాలు ప్రైవేట్ జిన్నింగు మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రైవేట్ వ్యక్తుల ప్రయోజనాన్ని ఆశించి చేస్తున్నారని రైతు పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు, వంటసామాగ్రి పంపిణీ



దుమ్ముగూడెం,నవంబర్4,ప్రభాతవార్త :

మండల పరిధిలోని పాతనారాయణరావుపేట గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించి పూరిళ్ళు దగ్ధమైన సంఘటనలో సర్వం కోల్పోయిన కూరం ప్రసాద్ కుటుంబాన్ని యలమంచి సీతారామయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో సీపీయం పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు, వంట సామాగ్రిని పంపిణీ చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన బాధితులకు పలువురు అండగా ఉండాలని ఈ సందర్భంగా పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, యలమంచి శ్రీనుబాబు, పెనుబల్లి సీతమ్మ, కూరం వీరభద్రం, పెనుబల్లి ప్రసాద్, కొమురం వీర్రాజు, అర్జున్, పద్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోల్లు కేంధ్రాల్లను సద్వినియోగం చేసుకోండి...

చింతకాని నవంబర్ 04, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని చింతకాని సొసైటీ ఛైర్మన్ కొండపల్లి శేఖర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని చింతకాని సొసైటీ కార్యాలయంలో రైతులకు పంట రుణాలు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపల్లి శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సొసైటీ రైతు సోదరులకు పంట రుణాలు పంపిణీ చేయడం సంతోషదాయకం అన్నారు. ఈ సొసైటీ పరిధిలో మొత్తం 59.22 లక్షల రూపాయల రుణాన్ని రైతు సోదరులకు అందజేయడం జరిగిందన్నారు. రుణాలు పొందిన రైతులు సొసైటీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆనందం వ్యక్తం చేశారు. అదే విధంగా సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు కావలసిన ఎరువులు, వ్యవసాయ పరికరాలు రైతులకు అందుబాటులో ఎలాంటి లోటు లేకుండా సొసైటీ నిల్వలు ఏర్పాటు చేయడం జరిగిందనీ, రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశంతో సొసైటీ ఆధ్వర్యంలో చింతకాని, నాగిలిగొండ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వరి దాన్యం దొడ్డు రకాలు క్వింటాకు రూ. 2320/-, సన్నరకంధాన్యం క్వింటాకు రాష్ట్ర ప్రభుత్వం వారి బోనస్‌తో కలిపి రూ. 2820/- చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులు తాము పండించిన వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు కేంద్రంలో విక్రయించి సరియైన ధర పొందవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు మాదినేని రవి, పాలకవర్గ సభ్యులు జిల్లపల్లి కుమారి, ఇలారపు బాబు, కార్యదర్శి మారగాని శ్రీనివాసరావు, పెద్దలు వేముల నరసయ్య, సంఘ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఓం నమశ్శివాయ భక్తుల నామస్మరణ

వైరా, నవంబర్04,ప్రభాతవార్త:



కార్తీకమాసం మొదటి సోమవారం పురస్కరించుకొని సోమవారం రోజున పాత శివాలయంలో భక్తులు తాకిడి పెరిగింది. దీంతో ఆలయ పరిసరాలు శివనామస్మరణతో వ ా ం ు ( వె ా గ ా ం ఃు . తెల్లవారుజాము నుండి భక్తులు శివాలయంలో బారులు తీరారు. బ్రహ్మశ్రీ వేదమూర్తులు కేతముక్కల సురేష్‌కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో శివునికి అభిషేకం ఘనంగా నిర్వహించారు. భక్తులకు కార్తీక సోమవారం విశిష్టతను వివరించారు. కార్తీక మాసంలో సోమవారాలు పరమ పవిత్రమైందని, శివ కేశవులకు చాలా ప్రీతికరమైన రోజులని మానవులందరూ భక్తిశ్రద్ధలతో ఉండాల్సిన రోజులని, అలాంటిరోజుల్లో తొలి సోమవారం నాడు మహన్యాస పూర్వ రుద్రాభిషేక పూజలు నిర్వహించారు. భక్తులు ఈ మాసంలో దీపాలు వెలిగించి దేవతామూర్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటే సర్వ పాపాలు పోతాయి. భక్తుల ప్రగాఢ నమ్మకం భక్తులు ఉదయాన్నే స్నానమాచరించి ఆలయం ముందు కార్తీకదీపం వెలిగించి దర్శనం చేసుకున్నారు. సువర్చలా సమేత భక్తాంజనేయస్వామి వారికి రంగా సింహాద్రి, ఝాన్సి దంపతులు స్వామి వారికి వెండి కిరీటం వెండి ఆభరణం చేయించి అర్చకులకు అందించారు. భక్తులు శివుని దర్శించుకొని శ్రీరాజరాజేశ్వరి స్వామిని దర్శించుకున్నారు. అర్చకులు భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించారు.

## కుట్టుమిషన్ వితరణ




వైరా, నవంబర్04,ప్రభాతవార్త:

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కొల్లా రాంబాబు కూతురు కొల్లా సాయి శరణ్య పుట్టినరోజు సందర్భంగా వైరా సాయిబాబా మందిరంలో నిరుపేద మహిళ కట్టముడి నాగరాజాకు కుట్టుమిషన్ అందించారు. అనంతరం జోన్ చైర్మన్‌పెనుగొండ ఉపేందర్‌రావు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ద్వారా రెండు సంవత్సరాల కాలంలో దాదాపు నిరుపేద మహిళలకు 500 పైగా కుట్టుమిషన్లు అందించామని వారి జీవనోపాధికి తోడ్పడ్డామని తెలిపారు. శిక్షణ పొందిన మహిళలకు మాత్రమే అందించామని ఉపేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, వైస్ ప్రెసిడెంట్ కొల్లా రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్‌పెరుమాళ్ళ కృష్ణమూర్తి, నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, కట్ల సురేష్, మిట్టపల్లి సత్యంబాబు, చెరుకూరు శ్రీనివాసరావు, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్‌కుమార్, ఆర్యవైశ్య ప్రముఖులు వనమా సూరి, గుండ్ల లక్ష్మీనర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం

కారేపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త :

ఇంటింటికి స్టికర్ అందించే కార్యక్రమాన్ని పర్యవేక్షించిన సింగరేణి మండల ఎంపీడీవో జి సురేందర్, ఎన్యూమరేటర్ జాకీర్‌బాబా ప్రారంభించారు. రైల్వే స్టేషన్ రోడ్‌లో శివాలయం కాలనీలో సర్వే నిర్వహిస్తుండగా ఎంపీడీవో ఇంటిని పరిశీలించి సర్వే యొక్క ప్రాముఖ్యతను, ప్రభుత్వ ఉద్దేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఎస్ నవీన్, సీఆర్పీలు విజయ్, మోతిలాల్, పంచాయితీ సిబ్బంది గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



*తల్లాడ, నవంబర్ 04, ప్రభాతవార్త*

మండల పరిధిలోని రంగం బంజర, వెంగన్నపేట గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గంగదేవిపాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపా సుధాకర్, గణేశుల రవి, ఏఈఓ త్రివేణి, కొమ్మినేని ప్రభాకర్‌రావు, సొసైటీ డైరెక్టర్లు అనుమోలు బుద్ధిసాగర్,తొండపు వీరాంజనేయులు, వాల్య, శ్రీదేవి, వెంకట్‌రెడ్డి, వెంకట రత్నం, సీఈఓ రాకేష్, ఆయా గ్రామాల ఏఈఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కుర్నవల్లి సొసైటీపై విచారణ

*తల్లాడ, నవంబర్ 04, ప్రభాతవార్త*



మండల పరిధిలోని కుర్నవల్లి సొసైటీలో పలు అవకతవకలు జరిగాయని ఇటీవల వచ్చిన వార్తలకు సంబంధించి సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాసులు సోమవారం విచారణ చేపట్టారు. సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి ధాన్యం విక్రయించిన రైతులకు కూడా రైతుల ఖాతాల్లో సిబ్బంది డబ్బులు వేయడాన్ని రిజిస్ట్రార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయగా సొసైటీ సీఈఓ ఒగ్గు నరసింహారెడ్డి తన నిర్లక్ష్యం వల్లే డబ్బులు వేరే ఖాతాల్లో జమ అయ్యాయని, తిరిగి వాటిని రైతులకు ఇవ్వడం జరిగిందని వాపోయినట్లు తెలిసింది. వీటికి తోడు మరి కొన్ని ఆరోపణలు రాగా వాటిపై ఫిర్యాదు చేసేందుకు రాకపోవడం గమనార్హం. సొసైటీపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేయడం 20 రోజుల్లో రెండో సారి. ఈ విచారణలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారే అగ్రభాగాన ఉండటం కొసమెరుపు.

## వినియోగంలోకి తల్లాడ పంచాయితీ మరుగుదొడ్లు



*తల్లాడ, నవంబర్ 04, ప్రభాతవార్త*

తల్లాడ పంచాయితీ ఆధ్వర్యంలో నిర్మించిన మరుగుదొడ్లను సోమవారం నుండి వినియోగంలోకి తీసుకురావడం జరిగిందని ఎంపిడిఓ చంద్రమౌళి తెలిపారు.ఎన్నికల ముందు హడావిడిగా నిర్మాణం చేసిన మరుగుదొడ్లు వినియోగంలోకి తీసుకురాకుండా కాలయాపన జరిగిన నేపథ్యంలో ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, పంచాయితీ కార్యదర్శి కృష్ణారావు, నాయకులు దగ్గుల రఘుపతిరెడ్డి, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అతి త్వరలో ఇందిరమ్మ ఇళ్ళు: ఎమ్మెల్యే డాక్టర్ మట్టా

*కల్లూరు, నవంబర్ 04, ప్రభాతవార్త*



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో త్వరలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు త్వరలో చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామంలో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం (ఐకెపి)ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులకు సంక్షేమ పథకాలు, రుణమాఫీ అమలు, సన్నరకం వరి క్వింటాకు రూ. 500/-లు బోనస్‌ను రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు సంక్షేమ పథకాలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేంద్ర, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంఏఓ, ఎంపిఓ, ఎస్సై, ఏఓ, ఏఈఓ, వ్యవసాయ అధికారులు, ప్రభుత్వ అధికారులు, సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, కల్లూరు మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, రైతు సోదరులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి



*కల్లూరు, నవంబర్ 04, ప్రభాతవార్త*

మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామంలో ఆర్డిఓ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి సర్వే, ఇండ్ల జాబితా కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి

*పెనుబల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త*



మండల పరిధిలోని బయ్యన్నగూడెం, తుమ్మలపల్లి, వియం. బంజర, పెనుబల్లి గ్రామాలలో సోమవారం ఎంఎల్‌ఏ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులకు సంక్షేమ పథకాలు, ఋణమాఫీ అమలు, సన్నరకం వరి క్వింటాకు రూ. 500లు బోనస్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందిస్తుందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు త్వరలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మంత్రులు తుమ్మల, భట్టి, పొంగులేటి ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, తహశీల్దార్ ప్రతాప్, ఎంపిడిఓ అన్నపూర్ణ, వ్యవసాయ అధికారి ప్రసాద్ రాజు, ప్రభుత్వ అధికారులు, తుమ్మలపల్లి, బయ్యన్నగూడెం, వియం. బంజర యూత్ కాంగ్రెస్ నాయకులు, రైతు సోదరులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## మధ్యాహ్నం భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించండి

*సత్తుపల్లి,నవంబర్ 4,ప్రభాతవార్త:*



మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు మరియు గత 14 నెలలు కాలంగా ఉన్నటువంటి ఫెండింగ్ బిల్లులు చెల్లించాలని మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు నిమ్మటూరి రామకృష్ణ జిల్లా కలెక్టర్‌కు, జిల్లా విద్యాశాఖ అధికారికి పలు సమ్యలతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 ఆగస్టు నుం2024 అక్టోబర్ వరకు రావాల్సిన కోడిగుడ్ల బిల్లులను అలాగే తొమ్మిది, పదవ తరగతుల మెనూ చార్జీలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఇచ్చే 2000 గౌరవ వేతనం, అలాగే అల్పాహార బిల్లులు గత 14 నెలలుగా ఫెండింగ్‌లో ఉన్నాయని వీటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులకు విన్నవించారు. ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు మెనూ చార్జీలు పెంచిందని, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తినే పిల్లల మెనూ చార్జెస్ కూడా పెంచాలని ఈ సందర్భంగా నిమ్మటూరి కోరారు. అలాగే వంట పాత్రలు, గ్యాస్, తదితర అవసరమైన సమాగ్రి కోసం బడ్జెట్ విడుదల చేయడం జరిగిందని తక్షణమే మండల విద్యాశాఖ ద్వారా వంట పాత్రలు, వంట గ్యాస్ బండలు సరఫరా చేయాలని ఈ సందర్భంగా నిమ్మటూరి రామకృష్ణ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సత్తుపల్లి మండల కార్యదర్శి తెలగారపు రామారావు, మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు మహదేవ లక్ష్మి, ఎస్‌కె రహిమున్నీషా, పూసి సీత, సత్యవతి, గుడే రాజ్యలక్ష్మి, కృష్ణవేణి, నర్సమ్మ,చిట్టెమ్మ, కనకమ్మ, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గురుస్వామిని ఆహ్వానించిన మున్సిపల్ చైర్మన్

*సత్తుపల్లి,నవంబర్ 4,ప్రభాతవార్త:*



పట్టణంలోని జేవీఆర్ పార్కు ఎదురుగా ఉన్నటువంటి శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామివారి ఆలయంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ స్వామి బ ౦ ద . ే ఎ ా ౦ ే ౦ నిర్వహిస్తున్నటువంటి " తంత్ర మహాపడి పూజా " కార్యక్రమానికి బ్రహ్మశ్రీ చంద్రమౌళి వెంకటేష్ శర్మ గురుస్వామిని హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి సోమవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 20వ తేదీ సాయంత్రం 6.40 నిమిషాలకు ఈ కార్యక్రమం అయ్యప్ప స్వామివారి ఆలయంలో నిర్వహించబడుతుందని గురుస్వామి చంద్రమౌళి వెంకటేష్ శర్మ గురుస్వామిని ఆహ్వానించడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ స్వామి వెంట గురు స్వాములు ద్రోణంరాజు మల్లిఖార్జున శర్మ స్వామి, దురిశేటి శ్రీనివాస స్వామి, పర్వతనేని వేణు స్వామి, మట్ట శివ స్వామి తదితరులున్నారు.

## నేరడలో ఉచిత చేప పిల్లల పంపిణీ...

*చింతకాని నవంబర్ 04, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని నేరడ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో మత్స్యశాఖ సొసైటీ వారికి ఉచిత చేప పిల్లల పంపిణీ చేశారు. ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లలను మత్స్యశాఖ సభ్యులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. అనంతరం నేరడ చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు, పులిపాటి వీరభద్రం, పులాపాటి బాబు, మట్టా రవి, మట్టా, మల్లయ్య, పులిపాటి శేషగిరి, పులిపాటి శ్రీను, షేక్ దస్తగిరి, మట్టా నరసింహారావు, బండి నాగేష్, అన్నపురెడ్డి గురవయ్య, మట్టా ఉపేందర్, మత్స్యశాఖ సిబ్బంది భాను ప్రసాద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి



**కూసుమంచి, నవంబర్ 4 (ప్రభాతవార్త) :**
కూసుమంచి మండలం లోక్యాతండా గ్రామానికి చెందిన జర్పుల మోతీలాల్ కుమారుని వివాహం సోమవారం అంగరంగవైభవంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి రాష్ట్రరెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దంపతులకు నూతన వస్త్రాలను అందించి దీవించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటితో పాటు క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటికి ఆహ్వానం



**కూసుమంచి, నవంబర్ 4 (ప్రభాతవార్త) :**
కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఈ నెల 15వతేదీన కూసుమంచి శివాలయంలో జరిగే ప్రత్యేక అభిషేకాలు, పూజల కార్యక్రమానికి హాజరు కావాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని శివాలయం ఈవో శ్రీకాంత్, ఆలయ ప్రధాన అర్చకుడు శేషగిరిశర్మ, గ్రామపెద్దలు కోరారు. సోమవారం వారు మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి శివాలయంలో జరిగే పూజలకు హాజరవ్వాలని వారు కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తప్పకుండా హాజరవుతానని మాట ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయం..



**కూసుమంచి, నవంబర్ 4 (ప్రభాతవార్త) :**
కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా కూసుమంచి శివాలయం భక్తులతో కిటకిటలాడింది. ఓం నమశ్శివాయ..అంటూ పంచాక్షరీ మంత్రంతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. అలయ అర్చకులు శివలింగానికి ప్రత్యేక రుద్రాభిషేకాలు, మహారుద్రాభిషేకాలు, బిల్వార్చనలు నిర్వహించారు. పంచామృతాలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకం చేశారు. భక్తులు తెల్లవారుజామునే ఆలయప్రాంగణంకు చేరుకుని కార్తీక దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు శేషగిరిశర్మ భక్తుల పేరిట అర్చనలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నవోదయలో ఖాళీసీట్ల భర్తీకోసం దరఖాస్తుల ఆహ్వానం

**కూసుమంచి, నవంబర్ 4 (ప్రభాతవార్త) :**
కూసుమంచి జవహర్ నవోదయ విద్యాలయంలో 2025 సంవత్సరానికి 9వ తరగతి, 11వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం నిర్వహించే గడువుతేదీ పొడిగించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. సాంకేతిక కారణాలవల్ల నవంబర్ 9వరకు పొడిగించడం జరిగిందని సోమవారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## మండల ఆదర్శ రైతుల కమిటి అధ్యక్షుడుగా దేవరశెట్టి



**నేలకొండపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త:**
నేలకొండపల్లి మండల ఆదర్శ రైతుల కమిటి అధ్యక్షుడుగా దేవరశెట్టి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆదర్శ రైతుల సంఘం రాష్ట్ర కమిటి ఆధేశాల మేరకు సోమవారం నేలకొండపల్లి నందు ఆదర్శ రైతులు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తాత్కాలికంగా మండల ఆదర్శ రైతుల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటి ఉపాధ్యక్షులుగా తేజావత్ శివాజీ, మక్తాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గుడిబోయిన వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా పెదపాక ముత్తయ్య, సలహాదారుడుగా తెల్లాకుల అప్పారావు, సభ్యులుగా ఆళ్ళ ఈశ్వరమ్మ, నోచిన లక్ష్మయ్య, ధనావత్ సైదులు, గొనుగుంట్ల కోటేశ్వరరావు, తేజావత్ కోటేశ్వరరావు, జర్పుల పద్మ, బోయిన నర్సింహారావు, కళ్ళేం కృష్ణారెడ్డి, యర్రా సీతారాములు, మందడి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

## రైతు సమస్యలపై మంత్రి పొంగులేటికి వినతి

**కూసుమంచి, నవంబర్ 4 (ప్రభాతవార్త) :**
రైతుల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం, తెలంగాణ రైతు సంఘం నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరారు. సోమవారం సీపీఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ (రాజు) ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటికి కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకుతో మంత్రి మాట్లాడుతూ తప్పకుండా రైతాంగ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శి రాజు మాట్లాడుతూ రైతులు పత్తి పంటను మార్కెట్‌కు తీసుకెళితే తేమశాతం చూపి కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. తేమశాతంతో సంబంధం లేకకుండా పత్తి కొనుగోలు చేయాలని, అలాగే వరిపంట కోతకోసి కాటాలకు సిద్ధంగా ఉన్నా ప్రభుత్వం ఎక్కడా కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదని, వెంటనే ఏర్పాటు చేసి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు యడవల్లి రమణారెడ్డి, శీలం గురుమూర్తి, తెలంగాణ రైతు సంఘం మండలకార్యదర్శి బిక్కసాని గంగాధర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గన్యానాయక్, కర్ణబాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## కుటుంబ సమగ్ర సర్వేను స్వాగతిస్తున్నాం

**కూసుమంచి, నవంబర్ 4 (ప్రభాతవార్త) :**
తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఈ నెల 6నుంచి చేపట్టనున్న కుటుంబ సమగ్ర సర్వేను స్వాగతిస్తున్నామని బీసీ సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షుడు పోశం నాగార్జున అన్నారు. పాలేరులో జరిగిన బీసీ సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక దశాబ్దాలుగా బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య బీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేన్లు కల్పించాలని చేసిన ఉద్యమాల ఫలితంగా, తాము అధికారంలోకి వస్తే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు న్యాయం చేయాలని నేడు జనగణన చేపట్టడం జరుగుతుందని అన్నారు. అధికారులు ప్రతిఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారని, వారికి సహకరించి పూర్తి వివరాలు అందజేయాలని కోరారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం గ్రామాలలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నారని, ఆ కమిటీలలో బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపకులాలకు అతీతంగా బీసీలంతా గ్రామాలలో ఐకమత్యంగా ఉంటూ తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలునిచ్చారు. త్వరలో బీసీ సంఘాన్ని బలోపేతం చేసేందుకు గ్రామగ్రామాన కమిటీలు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణబీసీ సంఘం పాలేరు ఇన్‌చార్జ్ పోశం నాగార్జునతో పాటు, కూసుమంచి మండల కార్యదర్శి శీలం శ్రీనివాస్, పాలేరు బీసీనాయకులు దాసరి వెంకన్న, సాయిని వెంకన్న, నిమ్మల శ్రీను, అద్దంకి అప్పన్న, బత్తుల ఉప్పయ్య, నూకల హుస్సేన్, శీలం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తాం



**నేలకొండపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త:**
రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని బిజేపి కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు, బిజేపి సభ్యత్వ నమోదు సహప్రముక్ గోలి మధుసూదన్‌రెడ్డి వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి నందు బిజేపి పార్టీ సభ్యత్వ నమోదును ఆయన సమీక్షించారు. అనంతరం, స్ధానిక విలేకరుల సమావేశంలో గోలి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి దేశాన్ని ప్రతిష్టాత్మకమైన దేశంగా తీర్చిదిద్దుతున్నారని ఆయన చెప్పారు. ఆయిల్‌ఫామ్ రైతులకు కేంద్ర ప్రభుత్వం ఎకరానికి రూ.10వేలు పెట్టుబడి సాయంగా అందిస్తోందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం అస్ధవ్యస్ధ పాలన సాగిస్తోందని ఆయన విమర్శించారు. మంత్రుల శాఖల మధ్య సమన్వయం కొరవడిందని ఆయన ఆరోపించారు. ఆరు గ్యారెంటీల పేరుతో రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం ఆగ్యారెంటీలను ఎప్పటి వరకు అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. మూసి నదిసుందరీకరణ పేరిట పేదల ఇళ్ళు కూలగొట్టే అధికారం కాంగ్రేస్ ప్రభుత్వానికి ఎవ్వరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. పేదవారి ఇళ్ళను కూలగొట్టే ప్రభుత్వంను నేను ఎక్కడ చూడలేదని ఆయన అన్నారు. బిజేపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులు పండించిన పంటలు అన్నింటికి మద్దతు ధర ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్య పెట్టి కాంగ్రేస్ అధికారం లోకి వచ్చిందని ఆయన విమర్శించారు. రేషన్‌కార్డుతోసంభందం లేకుండా రైతులు అందరికి రూ.2లక్షలు రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్రంలోను, జిల్లా లోను బిజేపి పార్టీ సభ్యత్వ నమోదు ముమ్మరంగా సాగుతుందని ఆయన చెప్పారు. బిజేపి పార్టీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని ఆయన చెప్పారు. బిజేపి సభ్యత్వ నమోదు లక్షాన్ని విజయవంతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ , బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యుడు మన్నె కృష్ణారావు, నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి నాయకులు పురాణం దివాకర్, వెలిగేటి గిరి, వెలిగేటి వెంకటేష్, తంగెళ్ళ సతీష్, కొండ హర్ష, గోపి, సాయి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు అరెస్టు

**నేలకొండపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త:**



సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం కమిటి ఇచ్చిన చలో హైదరాబాద్ కార్యక్రమంను దృష్టిలో పెట్టుకుని నేలకొండపల్లి పోలీసులు ముందస్తుగా నేలకొండపల్లి సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు, అమ్మగూడెం గ్రామ మాజీ సర్పంచ్ గండు సతీష్‌ను
సోమవారం అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించారు. తమకు రావలసిన బిల్లుల చెల్లింపును కోరుతూ
శాంతియుతంగా నిరసన తెలిపితే పోలీసులు అరెస్టు చేయడం అన్యాయమని అమ్మగూడెం గ్రామ మాజీ సర్పంచ్ గండు సతీష్ ఆవేదన వ్యక్తం చేసారు.

## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

### అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ

ఖమ్మం, నవంబర్ 4, ప్రభాతవార్త:



ప్రజవాణి దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ తెలిపారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ప్రజావాణి కార్యక్రమంకి అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా రావాలని ఎవరూ రాకుండా ఉండోద్దని అన్నారు. ఏఏ శాఖల నుంచి ప్రజావాణికి వచ్చారు ఎవరు రాలేదని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా వరద ప్రవాహ బాధితులు వస్తున్నందున వారి స్టేటస్ ఏమిటో చూసి వాళ్లకి అర్థమయ్యే విధంగా వివరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది.మామిళ్లగూడెం నుంచి ఒక దరఖాస్తుదారుడు తన ఇంటి వద్ద చెట్టుకూలిపోయే స్థితిలో ఉన్నందున డిఆర్ఎఫ్ సిబ్బందిని పంపించి తొలగించాలని అడగగా శానిటేషన్ సూపర్‌వైజర్ వెళ్లి చూసి తదనంతరం డిఆర్ఎఫ్ సిబ్బందిని తీసుకొని వెళ్లి తొలగించేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ ప్రజావాణిలో మున్సిపల్ అధికారులు ఈఈ కృష్ణలాల్, జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి కమీషన్ నిర్వహించనున్న బహిరంగ విచారణ వాయిదా

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఖమ్మం, నవంబర్ 4, ప్రభాతవార్త:

నేడు(మంగళవారం) ఖమ్మంజిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థలలో వెనుకబాటుతనం యొక్క స్వభావం, ప్రభావాన్ని సమకాలీన, క్షుణ్ణమైన, అనుభవపూర్వక విచారణను నిర్వహించడానికి తెలంగాణ బిసి కమీషన్ నిర్వహించనున్న ఉమ్మడి జిల్లాల బహిరంగ విచారణ అనివార్య పరిస్థితుల కారణంగా ప్రభుత్వం వాయిదా వేసిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించిన తర్వాత అట్టి విషయాన్ని తెలుపబడునని, ఉమ్మడి జిల్లాలోని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మొదటి కార్తీక సోమవారం స్వామి వారికి అభిషేకాలు

### భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

### శివనామ స్మరణతో మారుమ్రోగిన ఆలయాలు

ఖమ్మం కల్చరల్, నవంబర్4, ప్రభాతవార్త:





శివునికి ప్రీతీపాత్రమైన పవిత్ర కార్తీక మాసమహోత్సవాలలో భాగంగా కార్తీక సోమవారం నగరంలోని శివాలయం, శ్రీసత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి దేవస్థానం, శ్రీ అన్నపూర్ణాంబ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానం, ప్రభాత్‌టాకీస్ రోడ్డులోని సీతరామచంద్రస్వామి ఆలయం, ద్వారకమయి శ్రీ షిర్డి ఆశ్రమం, మరో 7శివాలయాలల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా జరిపారు.నాగులచవితి సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.స్వామి వారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు.అత్యంత పవిత్రమైన కార్తీక సోమవారం సందర్భంగా భ్రమరాంబ సమేత శ్రీ గుంటు మల్లేశ్వరస్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు.. ఆశేష భక్తులు వేకువ జామున ఆలయాన్ని చేరుకొని గుంటు మల్లేశ్వరస్వామికి అభిషేకాలు జరిపి హరతి తీసుకున్నారు. ఈ దేవాలయంలోని నాగ దేవతకు దీపారాధనలు చేశారు. శివనామ స్మరణతో ఆలయం కిక్కిరిసింది. భక్తులంతా భోళాశంకరుని నామాన్ని స్మరించారు. రాత్రి మహిళ భక్తులు దీపారాధనలు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు దావులూరి వీరభద్రం, దావులూరి క్రిష్ణశర్మ, కాల్వోడ్డు ఆంజనేయ స్వామి ఆలయ , మేనేజర్ బి.రామచంద్రమూర్తి, సభ్యులు చల్లా సత్యనారాయణ, రంగరాజు ఊర్మిళ, లక్ష్మినారాయణ, మల్లిఖార్జునరావు, అర్చకులు కృష్ణమాచార్యులు, కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయం ఆలయ పూజారులు పార్వతీశం శర్మ, రామాలయం ధర్మాధికారి రామకిషన్‌రావు, కార్యదర్శి కిషోర్ గుప్తా, అర్చకులు నరహారి కౌశికచార్యులు, దేవాలయ సిబ్బంది దీపక్, ఉపేందర్, కృష్ణ, ద్వారకామాయి షిర్డి సాయి సేవాశ్రమము అధ్యక్షులు కటకం చిన హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి కొదుమూరు లక్ష్మణమూర్తి, కోశాధికారి తుళ్ళూరు మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం, నవంబర్ 4, ప్రభాతవార్త:



సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 18వ డివిజన్ శ్రీరామ్‌నగర్ నెంబర్ 10 నందు టియుఎఫ్ఐడిసి నిధులు ఒక కోటి 75లక్షలతో చేపట్టిన సిసిరోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని, పద్ధతి ప్రకారం లైన్, లెవెల్, అందంగా, నీరు ఎక్కడికి వెళ్లాలో అక్కడికి వెళ్లేలా సరిగ్గా ఉండాలన్నారు. రోడ్డు వెడల్పు వర్క్ ఆర్డర్ ప్రకారం చేపట్టాలని పనుల నాణ్యతతో ఎక్కడా రాజీపడవద్దన్నారు. డ్రైయిన్లపై షాపులు, ఆక్రమణలు చేపట్టవద్దని ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయన్నారు. నదుల్లో ఇండ్ల నిర్మాణాలు, కాల్వల ఆక్రమణ, చెరువు అలుగుల ఆక్రమణలతో ప్రజలకు కష్టాలు వచ్చాయని మున్నేరు వరదలకు కారణం ఇదేనన్నారు. చేసే పని పదికాలాలపాటు అందరికి ఉపయోగపడేలా ఉండాలని మంత్రి అన్నారు. ఖాళీ ప్లాట్ల పరిశుభ్రత వుండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. పరిశుభ్రత ఉంటే రోగాల బారీనపడరని ఆరోగ్యంగా ఉంటే పిల్లలు బాగా చదివి అభివృద్ధి చెందుతారని, పరిశుభ్రత పాటించడం ప్రజలు బాధ్యతగా తీసుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఇంచార్జ్ నగరపాలక సంస్థ కమీషనర్ డా.పి.శ్రీజ, 18వ డివిజన్ కార్పొరేటర్ మందడపు లక్ష్మి, మనోహర్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, మేడారపు వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పక్కా ప్రణాళికతో ఇంటింటి సర్వే

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

### ఇంటింటి సర్వేలో ఏదశలోనూ పొరపాట్లకు తావివ్వవద్దు

### ఇంటింటి సర్వే నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, నవంబర్ 4, ప్రభాతవార్త:



రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణపై ప్రభుత్వం ఈ నెల 6వ తేది నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కాప్రణాళికతో ఏ దశలోనూ పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటింటి కుటుంబసర్వేకు సంబంధించి అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 633304 కుటుంబాలున్నట్లు అంచనా ఉందన్నారు. ప్రతి ఇంటి సర్వేకు పటిష్ట ప్రణాళిక చేశామన్నారు. 3654 ఇబిలుగా చేపట్టి 3719 ఎన్యుమరేటర్లను, 314 మంది సూపర్‌వైజర్ల, 5గురు నియోజకవర్గ అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు. వివిధ శాఖల నుండి గెజిటెడ్ అధికారులను సూపర్‌వైజర్లుగా వివిధ శాఖల సిబ్బందిని ఎన్యుమరేటర్లలుగా నియమించామన్నారు. ఖమ్మంకు డిప్యూటీ సిఇవో నాగలక్ష్మి, పాలేరుకు అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, వైరాకు డివిజనల్ పంచాయితి అధికారి రాంబాబు, సత్తుపల్లికి కల్లూరు ఆర్డీవో రాజేందర్, మధిర నియోజకవర్గ బాధ్యులుగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావులను నియమించినట్లు ఆయన అన్నారు. ఒక ఎన్యుమరేషన్ బ్లాక్‌కి ఒక సర్వేయర్ ఉండాలన్నారు. సర్వేలో 75ప్రశ్నలు ఉన్నట్లు, ఒక ఇంటి సర్వేకు 30నిమిషాల సమయం రోజుకు ఒక సర్వేయర్ 10 ఇండ్ల సర్వే చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. ఈనెల 6,7,8 తేదిల్లో ఇండ్ల లిస్టింగ్ పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఒక్కో సర్వేయర్‌కు 150 ఇండ్లు కేటాయించామన్నారు. రోజువారి లక్ష్యం పెట్టుకొని 15రోజుల్లో సర్వేప్రక్రియ పూర్తి చేయాలన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లను సిద్ధంగా ఉంచాలని వీరిని మండల స్టాటిస్టిక్ అధికారులు పర్యవేక్షణ చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఏ దశలో పొరపాట్లకు తావివ్వకుండా అధికారులు ఎప్పటికప్పుడు సూపర్ చెక్ చేపడుతూ పర్యవేక్షణ చేస్తూ వారికి కేటాయించిన విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌న పి.శ్రీనివాసరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత చేపపిల్లల పంపిణీ

దుమ్ముగూడెం, నవంబర్4, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి పథకంలో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని వివిధ పంచాయతీ పరిధిలో చెరువుల్లో చేప పిల్లలను వదిలేందుకు ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు సోమవారం ప్రారంభించారు. దుమ్ముగూడెం మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన కార్యక్రమంలో మండలంలోని 37 గ్రామపంచాయతీల్లో ఉన్న 120 చెరువులకు సంబంధించిన స్థానిక మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేశారు. బొచ్చె, రోహు, బంగారుతీగ సంతతికి చెందిన సుమారు 8,15,700ల చేపపిల్లలను ఈ కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సహకారాన్ని ఏజెన్సీలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి తియాజ్‌మహ్మద్‌ఖాన్, దుమ్ముగూడెం ఎంపీడీవో ఈదయ్య, ఎంపీవో రామకృష్ణ, ఏవో నవీన్‌కుమార్, పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## 'వార్తా' కథనానికి స్పందించిన అధికారులు
## - రోడ్డు పక్కన ఉన్న పిచ్చిమొక్కలు తొలగింపు



__రుద్రంపూర్, నవంబర్ 4 - ప్రభాతవార్త:__
రోడ్డు పక్కన ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించాలని పంచాయతీ ప్రజలు వేడుకుంటున్నారని 'వార్తా' దినపత్రికలో సోమవారం ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. పంచాయతీ స్పెసల్ ఆఫీసర్ సత్యనారాయణ స్పందించి పంచాయతీ కార్యదర్శి నర్మదను ఆదేశించారు. దీంతో పంచాయతీ కార్మికులతో వెంటనే రోడ్డు వెంట ఉన్న పిచ్చిమొక్కలను తొలగించారు. అధికారులు వెంటనే స్పందించడం పట్ల పంచాయతీల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

## ఆర్‌సీవోఏ క్లబ్‌లో ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్లకు శిక్షణ



__రుద్రంపూర్, నవంబర్ 4 - ప్రభాతవార్త:__
స్థానిక రుద్రంపూర్‌లోని ఆర్‌సీవోఏ క్లబ్‌లో వీటీసీ ఆధ్వర్యంలో ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం శాలెంరాజు పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దేందుకు ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్లు తమ వద్ద పనిచేసే ఉద్యోగులు, కార్మికులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, నాయకులు మల్లికార్జున్, ఎండీ రజాక్, ఉపేందర్‌బాబు, లక్ష్మణ్, చంద్రశేఖర్, రవీందర్‌లు పాల్గొన్నారు.


## గణేష్ టెంపుల్‌లో కార్తీక సోమవారం పూజలు



__కొత్తగూడెం టౌన్, నవంబర్ 4 - ప్రభాతవార్త:__
దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం పట్టణంలో వేంచేసి యున్న శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా సోమవారం



ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొలిసోమవారం కావడంతో ఉదయం నుంచే భక్తులు ఆలయానికి చేరుకొని కార్తీక దీపాలు



వెలిగించారు. విఘ్నేశ్వర పూజ, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, స్వామివారి అలంకరణ, నక్షత్ర హారతి, ఆకాశ దీపారాధన, దీపోత్స వం, జ్యోతిర్లింగం, సామూహిక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# మా గ్రామంలో మద్యపానం నిషేదం

### మద్యం అమ్మితే 20 వేల జరిమానే
### మద్యపాన నిషేదంపై ఏకగ్రీవంగా తీర్మాణం చేసిన మహిళలు



__ఆళ్ళపల్లి నవంబర్ 04 ప్రభాతవార్త:__
గ్రామాలు దేశ అబివృద్దికి పట్టుకొమ్మలు అంటారు. కాని గ్రామాలలో నాటుసార, చిగురు. మద్యం వంటి మత్తు పానీయాలు పెట్టి సేవిచడంవలన ఆదివాసి కుటుంబాలలో ఆదివాసులు కష్టపడితేగాని అంటే రెక్కఆడితేగాని డొక్క ఆడని పరిస్థితి కూలి చేస్తేనే వచ్చిన డబ్బులతో ఆ కుటుంబం గడపడమే కష్టంగా ఉన్న ఈ తరుణంలో ఈ మాయదారి మత్తు పానీయాలకు అలవాటు పడి ఆదివాసి గిరిజనులు సార, చిగురు, మద్యం సేవించడం వలన రోడ్డున పడేపరిస్థితి ఎర్పడుతుందని ఇప్పుడున్నఈ నెట్‌వర్క్ టెక్నాలీజీలో రేపటితరం ఏమౌతుందోనని అనంతోగు గ్రామంలోని మాజి ఎంపీపీ కొంద్రు మంజు బార్గవి అధ్వర్యంలో ఆ గ్రామంలో ఉన్న మహిళలందరు సోమవారం అనంతోగు గ్రామంలో మొదటగా గొత్తికోయల నివసించే గుంపులో డ్రంబులలో ఉన్న నాటుసార చిగురు పానకాలను పారబోశారు అనంతరం ఈ రోజుఉండి ఎవరైన నాటుసార, చిగురు, మద్యం అమ్మిన వారికి 20.000 జరిమాన విదించబడుఅని ఈ గ్రామంతో ఉన్న మహిళలందరు మత్తుపానీయాలు నిషేదించబడినవని వారికి తెలియజేశారు. అనంతరం మహిళలు అందరు గ్రామంలో కిరణాషాపులు వ్యక్తులు, కుటుంబాలు ఇతరులు ఎవరైన సరే మత్తుపానీయాలు అమ్మితే గ్రామ కులపెద్దల సమక్షంలో 20.000 జరిమాన విదిస్తామని గ్రామంలో మహిళలందరు ఏకగ్రీవంగా తిర్మాణం చేయడం జరిగిందని అన్నారు. ఏదిఏమైనప్పటికి ఆ గ్రామంలో ఉన్న మహిళలు మత్తుపానీయాలపై నిర్ణయం తీసుకోని ఒక ఏ జెండాపై నిలబడి సార చిగురు మద్యం పై ఏక గ్రీవంగా తిర్మాణం చేయడం పై అధికారులు పాలవర్గాలు హర్షం వ్యక్తం చేశారు.

## - కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
## - డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్





__చింతకాని నవంబర్ 04, ప్రభాతవార్త :__
రాష్ట్రంలోని కార్మికులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. మండల పరిధిలోని పందిళ్ళపల్లి రైల్వేస్టేషన్ పరిధిలో ఐఎన్టీయూసీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్టి విక్రమార్క సారధ్యంలో రాష్ట్రంలోని కార్మికులందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. కార్మికుల సంక్షేమ కోసం ప్రభుత్వం అనేక కార్మిక చట్టాలను అమల్లోకి తీసుకు వచ్చిందని తెలియజేశారు. పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్‌లోఎగుమతులు, దిగుమతులు స్టాక్ పాయింట్ ఏర్పడనున్న నేపథ్యంలో స్థానికులకు అవకాశం కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. మండలంలోని హమాలి కార్మికులకు న్యాయం జరిగేలా జిల్లా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. పనిచేసే హమాలీ కార్మికులు మాత్రమే కల్పించేందుకు మండల కాంగ్రెస్ నాయకులు ఐఎన్టీయూసీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు ఐక్యతతో పనిచేసి సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. వివిధ కార్మిక సంఘాల నుండి 400 మంది కార్మికులు ఐఎన్టీయూసీ లో చేరడం ఆనందంగా ఉందన్నారు. అంతకుముందు మండల కాంగ్రెస్ నాయకులు, ఐఎన్టీయూసీ నాయకులతో కలిసి పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఐఎన్టీయూసీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ పందిళ్ళపల్లి హమాలీ యూనియన్ మేస్త్రి మిరియాల నరసింహారావు డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళను సభ్యులతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఐఎన్టీయూసీ గౌరవ అధ్యక్షులు తిరుపతి గోవిందరావు, ఖమ్మం ఏఎంసీ మార్కెట్ కమిటీ మాజా వైస్ ఛైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం మండల కాంగ్రెస్ నాయకులు కూరపాటి కిషోర్, గోవిందరావు, బందెల నాగార్జున, కన్నెబోయిన గోపి, పాలకుర్తి నాగేశ్వరరావు, మద్దినేని రమేష్, వంగూరి రమేష్, తూము కోటేశ్వరరావు, గాదే రామారావు, పోతురాజు శ్రీను, నెల్లూరు కోటి, కూరపాటి రాము, తూము అంజయ్య, ఉసికెల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయ కమిషన్ కమిటీ సమావేశంలో డైరెక్టర్ రామ్‌రెడ్డి

__కామేపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త:__
వ్యవసాయ శాఖ కమిషన్ కమిటీ సభ్యుల సమావేశం సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించారు అగ్రికల్చర్ పార్మర్ వెల్ఫేర్ కమిషనర్ కమిటీ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. .రైతులకు మద్దతు ధర కల్పించే అంశాలపై చర్చించినట్లు గోపాల్‌రెడ్డి తెలిపారు. తొలుత రాష్ట్ర చైర్మెన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.